303669

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS



ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ✻✻✻ విజయవాడ సోమవారం 8—3—1971 Regd. N. No. 506 THE ANDHRA PATRIKA సంపుట 57 సంచిక 332 6 పుటలు 15 పైసలు



తమిళనాడు, మైసూరు, కాశ్మీర్ రాష్ట్రాలలో కూడ ఎన్నికలు పూర్తి

బెంగుళూరులో ఉత్సాహం లేని స్థితి: తమిళనాడులో మందకొడిగా పోలింగ్

హనుమంతయ్య, వి. కె. ఆర్. వి. రావు. పూనాచా, ఎం.వి.కృష్ణప్ప, పి.రామమూర్తి భవితవ్యం నిర్ణయం



"ఇంకముంది బ్రహ్మాధికారులు సోషలిస్టులుగా మారుతూ ఉంటే తన పార్టీకి ఏం భయం లేదంటున్నాడు....."

న్యూఢిల్లీ, మార్చి 7: నేడు మూడు రాష్ట్రాలలోను, రెండు కేంద్రపాలిత ప్రాంతాలలోను మొత్తం 32 లోక్‌సభ స్థానాలలో పోలింగ్ జరిగింది. ఈ రోజుతో కాశ్మీర్, మైసూరు, తమిళనాడు రాష్ట్రాలలో పోలింగు పూర్తయింది.

మైసూరులో నేడు 14 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు పూర్తి అయ్యాయి. ఈ ఎన్నికలో 70 లక్షలమంది వోటర్లు పాల్గొన్నారు. నేడు పోటీలో ఉన్న ప్రముఖులలో కేంద్ర మంత్రులు శ్రీ కె. హనుమంతయ్య, డాక్టర్ వి. కె. ఆర్. వి. రావు, కుమారి సరోజినీ మహిషి, మాజీమంత్రులు శ్రీ పూనాచా, శ్రీ ఎం. వి. కృష్ణప్ప ఉన్నారు.

బెంగుళూరు, హాస్పేట్, కోలార్, మరో 11 లోక్‌సభ స్థానాలలో నేడు పోలింగ్ మందకొడిగా ప్రారంభమైంది. కాని మధ్యాహ్నానికి బెంగుళూరులోను, ఇతర ప్రాంతాలలోను వోటింగు అధికమై 12 గంటలకు సుమారు 30 శాతం మంది వోటు చేశారు.

మధ్యాహ్నం 12 వరకు రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగలేదని పోలీసులు చెప్పారు.

బెంగుళూరులో కార్మికవాడలు మినహా మిగిలిన ప్రాంతాలలో మధ్యాహ్నం 12 గంటల వరకు క్యూలు లేవు. పట్టణంలో కేంద్ర న్యాయశాఖా మంత్రి శ్రీ కె. హనుమంతయ్యకు, జనసంఘం అభ్యర్థి ప్రొఫెసర్ నోపాలకృష్ణఅడిగాకు మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఈ ఉభయ పార్టీల మధ్య కొంత ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది కాని పోలీసులు వారిని శాంతపరిచారు.

ఇందిరానగర్‌లో రెండు దొంగ వోట్లు, కాల్డ్‌టవున్‌లో ఒక దొంగ వోటు పడినట్లు తెలిసిందని, పోలీసులు చెప్పారు. ఇంతకు మినహా పోలింగ్ ప్రశాంతంగానే జరిగింది.

ఉదయం కార్మికవర్గానికి చెందిన స్త్రీలు అధికంగా వోటు చేశారు. ఈ ప్రాంతంలోని ఒక పోలింగ్ బూత్‌లో మొదటి మూడు గంటలలోను సుమారు 200 వోట్లు పోలయినాయి. సుమారు సగభాగం మంది స్త్రీలు వరుసలో ఉన్నారు.

బెంగుళూరు నీటుకు ముస్లింలీగ్ అభ్యర్థి శ్రీ ముక్తార్‌అహ్మద్‌కూడా పోటీ చేస్తున్నారు. ఈ అభ్యర్థిని తమకు అనుకూలంగా ఉపసంహరించుకోవలసిందని కాంగ్రెస్ నాయకులు కోరుతున్నట్లు వదంతులు అధికంగా ఉన్నాయి.

మంగుళూరు నియోజక వర్గంలో పోలింగు మందకొడిగా ప్రారంభమైంది కాని క్రమంగా పుంజుకుంది. మధ్యాహ్నం 12 గంటలకు 25 నుంచి 30 శాతం వరకు వోట్లు పోలయ్యాయి.

మంగుళూరు—1, మంగుళూరు—2 అసెంబ్లీ నియోజక వర్గాలలోని కార్మికవాడలలో ఎక్కువ సంచలనం కనిపిస్తోంది. ఇక్కడి జీడిపప్పు ఫ్యాక్టరీలలోని పని వారు జట్టు జట్టుగా వచ్చి వోటు చేశారు.

విరాజపేట అసెంబ్లీ నియోజకవర్గంలోని తోటలకార్మికులు మొదట వచ్చి వరుసలో నిలబడి వోటు చేశారు.

మైసూరు పట్టణంలో ఉదయం పది గంటలయ్యేవరకి వోటర్లు వరుసలలో అధికంగా ఉన్నారు. నగరంలో అంతటా పోలింగ్ ముమ్మరంగా జరిగింది. నగరంలో సుమారు వేయి బూతులు ఉన్నాయి.

మంగుళూరు పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి మాజీ మంత్రి శ్రీ పి. ఎం. పూనాచా పోటీ చేస్తున్నారు.

తమిళనాడులో

మద్రాసు, మార్చి, 7 — తమిళనాడు రాష్ట్రంలో లోక్‌సభ, రాష్ట్ర శాసనసభలకు జరుగుతున్న మధ్యంతర ఎన్నికలలో నేడు ఆఖరి రవుండులో 13 లోక్‌సభ స్థానాలకు, 78 శాసనసభ స్థానాలకు పోలింగ్ చురుకుగా సాగినట్లు తెలియవచ్చింది.

మధ్యాహ్నం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినట్లు ఏ పోలింగ్ ప్రాంతం నుంచి వార్తలు రాలేదు.

మధురై పార్లమెంటరీ నియోజకవర్గంలోను, దానికి సంబంధించిన ఆరు శాసనసభా నియోజకవర్గాలలోను మొదటి మూడు గంటలలోనే 20 శాతం పైగా పోలింగ్ జరిగింది. దిండిగల్ లోక్‌సభ స్థానంలోని కొన్ని ప్రాంతాల్లో మొదటి మూడు గంటలలోను 30 శాతం వోట్లు పోలయినాయి.

కోయంబత్తూరు జిల్లాలోకూడా పోలింగ్ చురుకుగా సాగింది. గోబిచెట్టిపాళియం, సింగనల్లూరు శాసనసభ నియోజకవర్గాల్లో మొదటి మూడు గంటలలో 25 నుంచి 35 శాతం వరకు వోట్లు పోలయ్యాయి.

నేడు రాష్ట్రంలో లోక్‌సభ స్థానాలకు పోటీ చేసిన ప్రముఖులలో శ్రీ పి. రామమూర్తి (మార్క్సిస్టు), శ్రీ ఆర్. వి. స్వామినాథన్ (కొత్త కాంగ్రెసు), శ్రీ డి. బావారస్ (సంస్థా కాంగ్రెసు) శ్రీ ఇ. వి. కె. సంపత్ (సంస్థా కాంగ్రెస్), శ్రీ ఎం. ముత్తుస్వామి (డి. ఎం. కె.) ప్రభృతులు ఉన్నారు.

రాష్ట్ర శాసనసభకు పోటీ చేస్తున్న ప్రముఖులలో శ్రీ ఒ. పి. రామన్ (రాష్ట్ర మంత్రి), శ్రీ పి. జి. కరుతిరుమన్ (సంస్థా కాంగ్రెస్), శ్రీ పి. కె. మూకయ్యతేవర్ (ఫార్వర్డ్ బ్లాక్ ప్రభృతులు ఉన్నారు.

తమిళనాడులో వోట్లు లెక్కింపు 10వ తేదీన ప్రారంభమవుతుంది. మొదటి శాసన సభా ఫలితం ఆ రోజు 5 గంటల తర్వాత అధికారికంగా ప్రకటింపబడుతుంది.

తమిళనాడులో మారెలిక్కారా నియోజకవర్గంలో కుష్ఠురోగుల శానిటోరియంలో 800 మంది రోగులు తమ వోటు హక్కును వినియోగించుకునేందుకుగాను ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొత్తం వెయ్యిమంది రోగులలో 800 మంది వోటరులు. కొట్టాయంలో క్రైస్తవ మతాధిపతులు, పీఠాధిపతులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

జమ్మూలో

జమ్ము, మార్చి 7 : జమ్ము—పూంచ్ నియోజకవర్గంలో నేడు పోలింగ్ ప్రశాంతంగా సాగింది. ఉదయం మందకొడిగా సాగినా తర్వాత చురుకుగా పోలింగ్ జరిగినట్లు మధ్యాహ్నం వరకు ఇక్కడ ఎన్నికల పరుగు కార్యాలయానికి అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

రాష్ట్రంలో నేడు మూడవ దశ పోలింగ్ జరుగుతోంది. ఈ నియోజకవర్గంలో 4.83 లక్షల మంది వోటర్లు వున్నారు.

ఈ నియోజకవర్గంలో శ్రీ ఇంద్రజిత్ సింగ్ హెయర్ (కొత్త కాంగ్రెసు) శ్రీ ఉజీర్ అబ్దుల్ అహ్మద్ (జనసంఘ్) మధ్య పోటీ జరుగుతోంది. వీరు కాక మరి 7 గురు పోటీలో వున్నారు.

మణిపూర్‌లో చురుకుగా పోలింగ్

మణిపూర్, మార్చి 7 : మణిపూర్ స్థానానికి నేడు జరిగిన ఎన్నికలో పోలింగ్ నేటి ఉదయం చురుకుగా ప్రారంభమైంది. ఈ నియోజకవర్గంలో 2.86 లక్షలమంది వోటర్లు వున్నారు.

రద్దు అయిన లోక్‌సభ సభ్యుడు, మిత్రవార కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ ఎం. మేఘచంద్ర, కొత్త కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఎస్. టోంబిసింగ్, సంస్థా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ రాజకుమార్ ఖులజిత్‌సింగ్ మరి నలుగురు పోటీలో వున్నారు.



దద్దయిం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు డాక్టర్ రామ్‌సుభాగ్ సింగ్ బీహార్‌లోని బక్సార్ నియోజకవర్గంలో వోటు చేయడానికి వచ్చిన నేటి దృశ్యం

పోలింగ్ కేంద్రంలో భర్తమీద అలుక

క్యూలో నిలబడమన్నందుకు

కోయంబత్తూరు, మార్చి 7: ఇల్లాలైతే యింటిదగ్గరే అధికారం చెలాయించాలి గాని పోలింగ్ కేంద్రంలో కాదు అన్న భర్త కొంచెం యిబ్బంది లోనే పడ్డాడు. అందితిలారు అసెంబ్లీ నియోజకవర్గంలోని ఒక పోలింగు కేంద్రంలో పోలింగు అధికారిగా ఒక అధ్యాపకుడున్నాడు. బయట పోలింగు కేంద్రంలో వోటు చేయటానికి నిరీక్షిస్తూ పలువురు క్యూలో వున్నారు. ఆ సమయంలో ఆ అధ్యాపకుని భార్య దురూపి పోలింగు కేంద్రంలోకి వచ్చివేసింది. పోలింగు బూత్‌లో అభ్యర్థులు పోలింగు అధికారి భార్యను ఆపి, వెనుతిరిగి పోయి క్యూలో నిలబడమని ఆదేశించాడు.

భార్యకు చాలా కోపం వచ్చింది. సరే! యింటికొచ్చాక మీ సంగతి చూస్తాను అంటూ విసవిస కోపంగా వోటు చేయకుండా వెళ్లిపోయింది. భవానీసాగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో వోటర్లు నిలబడ్డ క్యూలోనే జీపు దొంగతనం జరిగింది.

గోబిచెట్టిపాలెంలో ఒక వోటరు వోటు వేసి తన అభ్యర్థి పేరు గట్టిగా అరిచాడు.

న్యూఢిల్లీ, మార్చి 7. కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ కె. కె. షా నాలుగు రోజుల పర్యటనకుగాను నేడు పశ్చిమబెంగాల్ వెళ్ళారు. మైసూరు, మహారాష్ట్రలలో పర్యటించి, ఆయన నిన్ననే ఇక్కడికి తిరిగి వచ్చారు.

రాష్ట్రంలో 50 శాతం పైగా ఓట్లు పోలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: ఆంధ్రప్రదేశ్ నుంచి లోక్‌సభకు మొన్న జరిగిన ఎన్నికలలో సుమారు 50 శాతం వోట్లు పోలయ్యాయి.

మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో 55 శాతం, నాగర్‌కర్నూల్ రిజర్వు స్థానానికి 45 శాతం వోట్లు పోలయ్యాయని అంచనా.

గుంటూరు జిల్లా మొత్తం వోటర్లలో సుమారు 60 శాతం మంది వోటు చేసినట్లు తెలుస్తోంది. ఖమ్మంజిల్లాలో 57 శాతం, తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం, కాకినాడ నియోజకవర్గాలలో 50 నుంచి 55 శాతం రాజమండ్రిలో 60 నుంచి 65 శాతం పోలయ్యాయి.

మెదక్ జిల్లాలో సుమారు 45 శాతం, పశ్చిమగోదావరి జిల్లాలోని ఏలూరు, నరసాపురం నియోజకవర్గాలలో 55 నుంచి 60 శాతం, కొవ్వూరు పట్టణంలో 75 శాతం వోట్లు పోలయ్యాయి.

అనంతపురం నియోజకవర్గంలో 55 నుంచి 60 శాతం వోట్లు పోలయ్యాయి. పట్టణాలలోను, మేజర్ పంచాయితీలలోను ముమ్మరంగా వోట్లు పోలయ్యాయి. తిరుపతి రిజర్వు నియోజకవర్గంలో సుమారు 70 శాతం వోట్లు పోలయ్యాయి.

కడప, రాజంపేట నియోజకవర్గాలలోని గ్రామాలలో సుమారు 30 శాతం, పట్టణ ప్రాంతాలలో 40 శాతం వోట్లు పోలయ్యాయి.

నల్గొండ, మిర్యాలగూడ నియోజకవర్గములో 40 నుంచి 45 శాతం, నెల్లూరు, కావలి నియోజకవర్గాలలో 50 నుంచి 55 శాతం నిజామాబాద్‌లో 50 శాతం వోట్లు పోలయ్యాయి.

ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గంలో 59.8 శాతం వోట్లు పడ్డాయి. ఇబ్రహీంపట్నం, మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల వోట్లు మార్చి 10న ఇబ్రహీంపట్నంలో లెక్కిస్తారని తెలుస్తున్నది.

సికింద్రాబాద్ నియోజకవర్గంలో 513925 వోట్లలోను 218780 వోట్లు పోలయ్యాయి.

హైదరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో అత్యధికశాతం వోట్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రాంతంలో అతితక్కువశాతం వోట్లు పోలయ్యాయి.

—:o:—

బీహారులో 48 చోట్ల కొత్త పోలింగ్

పాట్నా, మార్చి 7: బీహారులోని 19 లోక్‌సభ నియోజక వర్గాలలోని 48 పోలింగ్ బూత్‌లలోను నేడు తిరిగి పోలింగ్ జరిగింది.

వీనిలో 35 పోలింగ్ బూత్‌లలో తిరిగి కొత్తగా పోలింగ్ జరిగింది. బ్యాలెట్ పెట్టెలను చించివేయడం చేసిన 13 పోలింగ్ బూత్‌లలో వోటు చేయకుండా మిగిలిపోయిన వారి వోట్లు పోలు చేశారు. అల్లర్లు కారణంగా మొదట నిలిపి వేసిన పోలింగును నేడు జరపాల్సి వచ్చింది.

—o—

కోయంబత్తూరు, మార్చి 7: విచ్చలవిడి కాంగ్రెస్ సమావేశంలో ఆదివారం జరిగిన కొట్లాటలు పురస్కరించుకుని వెల్లలోయిలో సంతాయితీ యూనియన్ అధ్యక్షుడు శ్రీ డి. రాజప్పమని నేడు పోలీసులు అరెస్టు చేశారు.

మొహరం సందర్భంగా పోలింగ్‌కు విరామం

న్యూఢిల్లీ, మార్చి 7: కొత్త పార్లమెంటుకు మరుసగా ఏడురోజులపాటు ఎన్నికలు జరిగి దాదాపు 25 కోట్లమంది వోటర్లకు అభ్యర్థులను ఎన్నుకోవడానికి అవకాశం కల్పించబడిన దరిమిలా రేపు మొహరం సెలవు సందర్భంగా ఎన్నికల అధికారులు విశ్రాంతి తీసుకుంటున్నారు.

ఇక మిగిలిన 2 కోట్ల 50 లక్షలమంది వోటర్లు 9, 10 తేదీలలో తమ వోటు హక్కు వినియోగించుకొంటారు. మార్చి 10వ తేదీతో పోలింగ్ పూర్తి కావడం మాత్రమే కాక 2785 మంది అభ్యర్థుల భవిష్యత్తు తేలుతుంది.

కేరళలో తొమ్మిది నియోజకవర్గాలలోను, బీహార్, హర్యానా, ఒరిస్సా, ఉత్తరప్రదేశ్‌లలోని కొన్ని భాగాలలోని వోటర్లు మంగళవారం వోటు చేస్తారు. పశ్చిమ బెంగాల్‌లోని 40 నియోజక వర్గాలలోను పోలింగ్ బుధవారం జరుగుతుంది.

అల్లర్లు జరిగడంవంటి కారణాలవల్ల బీహార్, హర్యానా, ఒరిస్సా, ఉత్తర ప్రదేశ్‌లలోని కొన్ని ప్రాంతాల్లో మళ్లీ పోలింగ్ జరపవలసి వచ్చింది.

బెంగాల్ వోటర్ల భయాందోళన స్థితి

ఫార్వర్డ్ బ్లాక్ నాయకునిపై దాడి

అసన్‌సోల్, మార్చి 7 : మార్చి 7 తోను, సి. ఆర్. పి. నియోజకవర్గంలోను బెంగాలును సైనిక జిల్లా కొత్త కేంద్రపాలుగా ఏర్పడ్డ ఒక జీపుపై బ్లాక్ ప్రధాన కార్యదర్శులు విన్ను దాడి చేసి నిన్న సమాచారం చేరింది. చెప్పా క్షిలాండికి [illegible] పోలు కావచ్చునని ఇలాంటి స్థితిలో తర్వాత ఏర్పడేది పూర్తిగా మైనారిటీ ప్రభుత్వమే కాగలదని ఆయన అన్నారు.

తూర్పు బెంగాలులో (తూర్పు పాకిస్తాన్) జరుగుతున్న విప్లవ ప్రభావం పశ్చిమ బెంగాలులో ఇప్పటికే కనిపిస్తున్నదని ఆయన చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా సైనిక దళాల తరలింపు పూర్తి

సైనిక దళాలను రాష్ట్రంలోని అన్ని తాలూకా కేంద్రాలకు తరలించే కార్యక్రమం పూర్తి అయింది.

ఈ కేంద్రాలలో సైనిక శిబిరాలు ఏర్పాటు చేశారు. సైనిక దళాలు అన్ని ప్రాంతాలలోను సంచారం చేస్తూ ఉంటాయని సైనిక దళాల ప్రతినిధి ఒకరు చెప్పారు.

సైనిక శాసనం రద్దుచేసి వెంటనే ప్రజాప్రభుత్వం ఏర్పాటు

అవామీలీగ్ నాయకుడు ముజిబుర్‌రహ్మాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 7 : పాకిస్తాన్‌లో సైనిక శాసనం వెంటనే రద్దుచేసి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని, ఆ తర్వాతనే మార్చి 25న ఏర్పాటైన జాతీయ అసెంబ్లీ సమావేశానికి హాజరయే విషయం తాను పరిశీలించగలనని అవామీ లీగ్ నాయకుడు షేక్‌ముజిబుల్ రహ్మాన్ నేడు ప్రకటించారు.

శ్రీ రహ్మాన్ ఢాకాలో బహిరంగ సభలో మాట్లాడుతూ తూర్పుపాకిస్తాన్ నుంచి సేనలను ఉపసంహరించాలని, సైన్యం చేతిలో మరణించిన వారి కుటుంబాలకు గాయపడిన వారికి నష్ట పరిహారం ఇవ్వాలని కోరినట్లు పాకిస్తాన్ రేడియో తెలిపింది. పాకిస్తాన్ జాతీయ శాసన సభను మార్చి 25 వ తేదీన సమావేశ పరచనున్నట్లు అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ కొత్తగా చేసిన ప్రకటనపై తూర్పు పాకిస్తాన్ నాయకుడు షేక్ ముజిబుర్ రహ్మాన్ చెప్పదలచుకున్నదేమిటో వినాలని పాకిస్తానీలు ఉద్విగ్నతతో ఎదురు చూస్తున్నారు. ఆదివారం జరిగిన నిర్ణయాన్ని అరుదు పరించి, జాతీయ శాసన సభ మార్చి 3వ తేదీన సమావేశం కావలసింది.

గత డిసెంబరు మాసంలో జాతీయ శాసన సభకు జరిగిన ఎన్నికలలో షేక్ ముజిబుర్ రహ్మాన్ నాయకత్వాన అవామీ లీగ్ విప్లవాత్మక మైన మెజారిటీ సంపాదించింది. అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ చేసిన రేడియో ప్రసంగం గూర్చి అవామీ లీగ్ కార్యవర్గంతో నిన్న రాత్రి జరిపింది శ్రీ యాహ్యా ఈ సాయంత్రం ఢాకాలో ఒక బహిరంగ సభలో ప్రసంగించనున్నారు.

అవామీలీగ్ కార్యవర్గం సమావేశానంతరం ఎలాంటి ప్రకటన వెలువడలేదు గాని, శ్రీ యాహ్యాఖాన్ ప్రసంగంపై అవామీ లీగ్ వైఖరిని షేక్ ముజిబుర్ నేడు ప్రకటించగలరని అనుకుంటున్నారు.

"దేశ సమగ్రతను కాపాడదానికి; సైనిక శాసనం క్రింద తమకుగల అధికారాలు బదిలీచేసి పూర్తిగా వినియోగించగలమని కూడా శ్రీ యాహ్యాఖాన్ నిన్న తమ రేడియో ప్రసంగంలో పేర్కొన్నారు. అయితే అధ్యక్షుని ప్రసంగం ప్రసారమైన 20 నిమిషాల అనంతరం ఢాకా నగర వీధులలో తూర్పు పాకిస్తానీయులకేంద్రం జరిపారని యు. పి. ఐ. వార్తా సంస్థ నేడు తెల్పింది.

ప్రదర్శకులు పట్టి జెండాలు ధరించి, అధ్యక్షుని ప్రకటనను మేము వ్యతిరేకిస్తున్నాం అని నినాదాలు చేశారు.

దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించవలసి ఉన్న జాతీయ శాసన సభ సమావేశాన్ని అధ్యక్షుడు వాయిదా వేయడంలో ప్రారంభమైన సమ్మె విన్న ఆరవరోజు కూడా కొనసాగింది.

ఢాకా నగరంలో ఆహార సరఫరా పరిస్థితి క్షీణిస్తూండటంవల్ల శనివారంనాడు చాలా మంది జనం నగరం విడిచివెళ్లారని, తూర్పు పాకిస్తాన్‌లో సోమవారంనుంచి గ్రామాలనుంచి ఆహార సరఫరాలు నిర్విఘ్నమాయనని కూడా యు. పి. ఐ. వార్తా సంస్థ తెల్పింది.

ఢాకా సెంట్రల్ జైలులోని 300 మందికి పైగా ఖైదీలు జైలుగోడ తప్పించుకుని పారిపోవటంతో చేరారు. పారిపోతున్న ఖైదీలపై పోలీసులు తుపాకి కాల్పులు జరపగా ముగ్గురు మరణించారు.

రావ్పిండిలోని రాయబార నివేదిక జైలు అధికారులను ఉంచేస్తూ, అప్పటికి పారిపోయిన 325 మంది ఖైదీలలోనూ నలుగురు తుపాకి కాల్పులవల్ల మరణించారని తెల్పారు.

యుద్ధ విరమణ గడువు పొడిగింపుకు ఇజ్రేల్ సమ్మతి

జెరూసలెం, మార్చి 7 : పశ్చిమాసియాలో యుద్ధ విరమణ గడువు ముగిసిన కొన్ని గంటలలోనే, ఆ గడువు పొడిగింపాని అన్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ చేసిన విజ్ఞప్తిని ఇజ్రేల్ నేడు ఆమోదించింది.

మధ్యప్రాచ్యంపై ఉథాంట్ నివేదికను కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటించింది.

పరిశీలించేందుకు మంత్రివర్గం సమావేశమైన అనంతరం వెలువడిన అధికార ప్రకటనలో ఎలాంటి కాలపరిమితి లేకుండా బేషరతుగా యుద్ధ విరమణ జరపాలని 1967 జూన్‌లో భద్రతా మండలి చేసిన తీర్మానానికి ఇజ్రేల్ కట్టుబడి ఉన్నట్లు పునరుద్ఘాటించింది.



కావలెను

బంట్లుగా 18–35వయస్సు, మెట్రిక్‌లోపు విద్యార్హత 120. పి.యు.సి. రు140 అప్రెంటీసు రు 160 పై విశాఖపట్నం,ఏలూరు,బందరు, పరాల, నెల్లూరు, చిత్తూరు, కడపలో కావాలి. దరఖాస్తులు అడ్రస్ వాస్తవి20 పైసల కార్డుపై వాణిజ్యవిభాగం,గుంటూరు–1కు22–3–71 లోగా పంపి ఫారాలుపొంది 7 రోజుల్లోగా నింపి పంపాలి. పిలవబడే వారికి ఛార్జీ చెల్లింపబడును.

హోమియోపతి

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్ట్రేషన్ పొందుటకై ఇంగ్లీషులేక హిందీలో వ్రాయండి. Board of Homeopathic Practitioners, Punjab Fazilka (Punjab)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అటవీశాఖ

ఆత్మకూరు డివిజను — కర్నూలు జిల్లా

వేలము నోటీసు

కర్నూలుజిల్లా ఆత్మకూరు డివిజను అడవులలోని 1970–71సంవత్సరం డిపార్టుమెంటల్ ఎక్స్ట్రాక్షన్ స్కీముకు సంబంధించిన ఆత్మకూరు డిపోలోని సుమారు 4000 cft కలపను సుమారు 1000 టన్నుల సుంటచెరకు అల్లువారిగా ఆత్మకూరుజిల్లా అటవీశాఖాధికారివల్లగాని,వారిప్రతినిధివల్లగాని, ఆత్మకూరు గవర్నమెంటు డిపోలో 16–3–71 తేదిన ఉదయం 11 గంటలనుండి బహిరంగముగా వేలము వేయబడును. వేలం షరతులు వివరములు మొదలగునవి ఆత్మకూరుజిల్లా అటవీశాఖాధికారినుండి పొందవచ్చును.

[సం.] పి. మురళీధరరావు.
జిల్లా అటవీశాఖాధికారి, ఆత్మకూరు,
కర్నూలుజిల్లా

హోమియోపతి

హోమియోపతి వైద్యము పోస్టు ద్వారా నేర్పబడును.పిమ్మట ఉన్నతమైన M.D.H. Diploma యివ్వబడును. మంచి భవిష్యత్తు కలదు. ఉచిత ప్రాస్పెక్టసుకై వెంటనే దరఖాస్తు చేయండి. Premier Homeopathic Medical College, 184, Sector 19-A, Chandigarh భారతదేశంలో మిక్కిలి పెద్ద కళాశాల.

వధువు కావలెను

[illegible] ఉద్యోగము, 27 సం॥ వయస్సు, ఈ పత్రికలు [illegible] శరీర దారుఢ్యం, అందము [illegible] ప్రభుత్వం, ఇక్కడుస్సు గడించిన బి.ఇ. (మెకానికల్) [illegible] యువకునకు చక్కని విచ్ఛిత్తరించి అమెరువు కావలెను. మెడి[illegible] పాటాలు నిర్వాహక చూపబడు[illegible]కు వెళ్ళడం లేక త్రం: [illegible] No. 1. [illegible] శ్రీ జగజ్జీవన్ [illegible] వికాశ [illegible] తుమ్మంద [illegible]



గుంటూరు మునిసిపాలిటి

టెండరు నోటీసు

RC. D 2–2203/71 తేది 3–3–71

1971–72 సంవత్సరమునకు కావలసియున్న యీ దిగువ పేర్కొన్న సామగ్రిని సరఫరా యిచ్చుటకు సీలువేసిన టెండర్లను మునిసిపల్ సెక్రటరీవారు లేదా వారిచే అనుమతి పొందిన ప్రతినిధిచే 25–3–71తేది సాయంత్రం 4 గంటల వరకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 5 గంటలకు బాహరయిన టెండర్ల సమక్షములో తెరిచెదరు.

టెండరు షెడ్యూల్లు, ఇతర వివరములను, యీ క్రింద ఆయా అయిటముల కెదురుగా తెలిపిన రుసుముపు మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి అన్ని పని రోజులలోనూ, 24–3–1971 తేది సా. 4 గంటల వరకు మునిసిపల్ ఆఫీసునుండి పొందవచ్చును.

వ. నెం.	సరఫరా చేయవలసిన సామగ్రి పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు	టెండరుడిపాజిట్
		రూ. పై.	రూ. పై.
1.	పారిక్‌గ్రీస్	5–10	500–00
2.	పెట్రోలియం ప్రొడక్ట్సు, ఇతర లూబ్రికెంట్ ఆయిల్స్	20–40	2000–00
3.	దాణా సామగ్రి	6–12	600–00
4.	కన్సర్వెన్సీ సామగ్రి	6–12	600–00
5.	కన్సర్వెన్సీ ఇనుప సామాను	8–16	800–00
6.	కొబ్బరినూనె, సబ్బులు (501 వగైరా	10–20	1000–00
7.	[illegible] సైక్లోస్టైల్ బండ్లు, [illegible] తులతోపాటు గ్రే కలర్ (20 నుండి 25 గ్యాలన్ల కెపాసిటీ గల డ్రమ్ములు 12" × 12" సరిత్ కుషన్ టైర్లు వేసిన చక్రములు ఉండవలెను.)	5–10	500–00
8.	ఫెనాయిల్, బ్లీచింగ్ పౌడర్	2–04	200–00
9.	స్టేషనరీ సామగ్రి	6–12	1000–00
10.	ప్రింటింగ్ మరియు బైండింగ్ పనులు	2–04	500–00
11.	బండ్లు వగైరాలకు నెంబరు ప్లేట్లు సరఫరా చేయుట.	1–00	50–00
12.	సల్ఫేట్ ఆఫ్ అల్యూమినియం ఫెర్రిక్‌ప్రీ సరఫరా చేయుట.	10–00	500–00
13.	99 శాతం ప్యూరిటీ గల కాపర్ సల్ఫేట్ సరఫరా చేయుట.	10–00	500–00

(సం. శాఖూర్‌లాల్,
సెక్రటరీ.

ఎడ్యుకేషనల్

రేడియో మెకానిజం, ఎలక్ట్రీషియన్స్ కోర్సు—మోటారు వైండింగ్ మెకానిజంలో ఉత్తమశిక్షణ. వివరములకు 20 పైసల కూపరు పంపండి.

Jawahar Electronics & T. V institute Recognised by Govt. Rajagopalachari st, vijayawada. 2

RAJASTHAN STATE LOTTERIES

లోజువారీ డ్రా ఫలితములు:
డ్రా తేది : 5–3–1971
రు. 1000లు బహుమతి పొందిన నెంబరు
బి. 305783
రు. 500లు బహుమతిపొందిన 4 నెంబర్లు
సి. 323750 ఇ. 297751
డి. 162453 ఎ. 301002
ఇతర సిరీస్‌లోగల పై నెంబర్లకు ఒక్కొక్కటికి రు. 50 వంతున 20 కన్సోలేషన్ బహుమతులు.
డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, శ్రీగంగానగర్.

WANTED

డ్రాయింగుతో అగ్రికల్చర్ ఇన్‌స్ట్రక్టర్లు గను, ఫీల్డుమెన్ II గను, ఫీల్డు అసిస్టెంట్ గ్రేడ్–3 గను, సేల్స్‌టైల ఉద్యోగములకు 3 వేలలు శిక్షణ పొంది ఆంధ్రా గవర్నమెంటు జరుపు పరీక్షలకు హాజరగుటకు 8 వ క్లాసు–ప్యాసు, ఏ.యు.సి. లోపు విద్యార్హతలు గల అభ్యర్థినీ అభ్యర్థులనుండి 31–3–71 తేదీలోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.పోస్టులు మెరిట్ స్కాలర్‌షిప్పు మరియు ఉద్యోగం గ్యారంటీ మొ.గు అనుకూలములు గలవు. మిగిలిన బ్రాంచీలు త్వరలో తెలుపబడును.
1. తిలక్‌రోడ్— అనంతపురం. 2. మెయిన్‌రోడ్—అమలాపురం. 3. కాకినాడ. 4. మరాటిపాలెం— ఒంగోలు. 5. రాజేంద్రనగర్ పోస్టాఫీసువద్ద— గుడివాడ. 6. మచిలీపట్నం. 7. నర్సరావుపేట. 8. విశాఖపట్నం. 9. కడప. 10. భీమవరం. 11. నిజామ్‌బాద్. 12.నల్గొండ. 13. సంద్యాల. 14 చిత్తూరు. మొ:గు సెంటర్లలో చేరునారు అప్లికేషన్ ప్రాస్పెక్టస్సు దగువహెడ్డాఫీసునుండిమాత్రమే రు. 1–50 ఎం. ఒ. చేసి పొందవలెను.
S. S. V. Ag. T. INSTITUTE, RamaRao Pet, Kakinada-4.

మహాదేవపట్నము గ్రామ పంచాయతీ

టెండరు నోటీసు

భీమవరం తాలూకా మహాదేవపట్నము గ్రామ పంచాయితీ ఈ దిగువ పడవరాలు పంచాయితీ ఆఫీసుకుచేర నప్పగించు చేయుటకు సీలువేయబడిన టెండర్లు 15–3–1971 వ తేదీ సాయంత్రము 4 గంటల వరకు స్వీకరించబడి, అదే రోజు సాయంత్రము 4–30 గంటలకు తెరువబడును. యితర వివరములు పంచాయితీ ఆఫీసు పనివేళలు వేళలందు ఈ దిగువ సంతకము చేసిన వారి నుండి పొందవచ్చును.

వ.నెం.	నప్పగించవలసిన డిపాజిట్టు	రూ.
1.	పిన్నుకెత్తు 40 వాట్సు బల్బులు — 100	25
2.	స్క్రూకెత్తు 40 వాట్సు బల్బులు — 100	
3.	ట్యూబులైట్లు 4 అడుగుల బారువి— 10	

(సం. రుద్రరాజు రామకృష్ణంరాజు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల ఉద్యోగుల సంఘం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7. ఉద్యోగుల మధ్య సహకారం ఐక్యత పెంచేందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖ ఉద్యోగుల సంఘం ఒకటి ఏర్పడింది.

కూటమంగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖ ఉద్యోగుల సంఘం సమావేశాన్ని ఫిబ్రవరి 13వ రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ ట్రస్టర్లర్లు శ్రీ డి. శ్రీరాములు ప్రారంభించారు. డిప్యూటీ డైరెక్టర్ శ్రీ బాబూరావువర్మ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

సౌజన్య సంఘం సమావేశకర్త శ్రీ కె. వి. సుబ్బారావు తమ స్వాగతోపన్యాసంలో శిక్షణ ఉత్పత్తిశాఖలలో ప్రభుత్వ వసతి గృహాలలో పనిచేసే ఉద్యోగస్థులకు జరిగే అన్యాయాలను గూర్చి ప్రస్తావించారు.

డైరెక్టర్ శ్రీ శ్రీరాములు ప్రసంగిస్తూ ఉద్యోగస్థులు ప్రజలనుండి విమర్శ పొందకుండా పనిచేయాలని, వారి వ్యయమైన కోర్కెలను తాను తప్పక బలపరుస్తానని చెప్పారు.

ఈ శాఖలో చాలినంత మంది ఉద్యోగులను తీసుకోవాలని, శాఖ చైతన్య వంతంగా పనిచేయడానికి ఉద్యోగస్థులు అంతా ఉత్సాహంగా పనిచేయడానికి అప్పుడు అవకాశం ఉంటుందని అధ్యక్షత వహించిన శ్రీ బాబూరావువర్మ అన్నారు.

శ్రీ ఎస్. జి. కె. మూర్తి వందన సమర్పణ చేశారు.

రాబోయే రెండు సంవత్సరాలకు ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది.

అధ్యక్షుడు: శ్రీ కె. వి. సుబ్బారావు ఆసిస్టెంట్ అధ్యక్షుడు: శ్రీ వి. సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎస్. జి. కె. మూర్తి, కోశాధికారి: శ్రీ డి. బాబూరావు ఉపాధ్యక్షుడు: శ్రీ గంగరాజు (తెలంగాణా) సహాయ కార్యదర్శి శ్రీ రంగయ్యాజ (తెలంగాణా) ఉపాధ్యక్షుడు: శ్రీ అర్జున్ (ఆంధ్ర) సహాయకార్యదర్శి: శ్రీ కె. రామమూర్తి (ఆంధ్ర), ఉపాధ్యక్షుడు: శ్రీ కె. నరసింహారావు (రాయలసీమ.)

—:o:—

"బబ్బారీ" పద్ధతి రిజిష్టర్‌లు

పభుత్వ గుర్తింపు సంఘం డిమాండ్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7 : గుమాస్తాల వ్యక్తిగతమైన రిజిష్టర్లను స్థానిక పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో వున్న పద్ధతిగా బబ్బారీ రిజిష్టర్‌లను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుమాస్తాల సంఘం గట్టిగా కోరింది.

సంఘం అధ్యక్షులు శ్రీ డి. వి. రమణారావు ఒక ప్రకటనలో యిలా తెలియజేశారు. గుమాస్తాల పర్సనల్ (వ్యక్తిగత) రిజిష్టర్ పద్ధతిని కొనసాగింపూలూ అంటే బ్రిటిష్ పరిపాలన క్రింది టెటన్‌హామ్ పద్ధతిని కొనసాగించినట్లు అవుతుంది.

బ్రిటిషు అధికారి అయిన శ్రీ టెటెత్ హామ్, భారతీయ గుమాస్తాల నిజాయితీపై ఎన్నడూ విశ్వాసం వుంచ లేదు. అందుకని తన పద్ధతిలో, చాలా పాతపడిపోయిన పర్సనల్ రిజిష్టర్‌లను ప్రవేశపెట్టాడు. గుమాస్తాలను బాధపెట్టడానికి భారతీయ అధికారులు యీ రిజిష్టర్‌లను ఉపయోగిస్తున్నారు.

ప్రస్తుతం బ్యాంకులలోను, రైల్వేలలోను, కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలలోనున్న పద్ధతికి సరిపోయే 'బబ్బారీ' పద్ధతి అప్పటి హైదరాబాద్ ప్రభుత్వంలో వుండేది. అప్పుడు యీ పద్ధతి బాగా పనిచేయబట్టి అప్పటి హైదరాబాద్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి యీ పద్ధతిని తాము మైసూరుకు, రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తరువాత బదిలీ అయినప్పుడు మైసూరులో కూడా ప్రవేశపెట్టారు. టెటెన్‌హామ్ పద్ధతిస్థానే దీన్ని ప్రవేశపెట్టినందువలన యీ పద్ధతి ఎంత ఉపయోగకరమో బుజువు అవుతున్నది.

—:o:—

యాదవ హైస్కూల్లో వార్షికోత్సవం

గుంటూరు, మార్చి 7 : పాతగుంటూరులోని యాదవ హైస్కూల్ 22వ వార్షికోత్సవం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం.వి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించారు.

కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మాట్లాడుతూ పాఠశాల సాధించిన ప్రగతిని ప్రశంసించి ఆనతి కాలములో ఈ విద్యా సంస్థ కళాశాలగా రూపొంద గలదని ఆశాభావం వ్యక్తపరిచారు.

హైస్కూల్ కమిటీ కార్యదర్శి శ్రీ గొరిపర్తి నాగభూషణం, ప్రధానోపాధ్యాయుడు శ్రీ శ్రీ డి. లక్ష్మీనారాయణ నివేదిక సమర్పించారు.

కమిటీ అధ్యక్షులు శ్రీ బాదినేడి సత్యనారాయణ యాదవ్ మాట్లాడుతూ ఉన్నత పాఠశాల కళాశాలగా మార్చేందుకు స్థానిక ప్రముఖుల, ప్రభుత్వ సహకారాలను అర్థించారు.

పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ చేబోలు హనుమయ్య, శ్రీ పాశం వెంకటేశ్వరరావు, శ్రీ టి. వి. ఎస్. నటరాజమూర్తి ప్రసంగించారు. శ్రీమతి వి. వి. తులశమ్మ విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కమిటీ సహాయ కార్యదర్శి శ్రీ కుంచా పుల్లారావు వందన సమర్పణ చేశారు.

మహారాష్ట్ర,రాజస్థాన్‌లలో పోలింగ్ సమాప్తం

న్యూఢిల్లీ, మార్చి 7—

మహారాష్ట్ర, నాగభూమి, రాజస్థాన్‌లలో పోలింగ్ ప్రశాంతంగా పరిసమాప్తమయింది. కేరళ, కాశ్మీర్‌లలో కూడా నిన్న పోలింగ్ జరిగింది ఈ రాష్ట్రాలలోని 49 నియోజకవర్గాలలో గల 180 లక్షల మంది ఓటర్లలో అధిక సంఖ్యాకులు తమ ఓటింగ్ హక్కును వినియోగించుకున్నారు. ఒకటి రెండు స్వల్పఘర్షణలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

మహారాష్ట్రలో 16 స్థానాలకు, రాజస్థాన్‌లో 21 స్థానాలకు, కేరళలో 10 స్థానాలకు, కాశ్మీర్, నాగభూమిలో ఒక్కొక్క స్థానానికి నిన్న పోలింగ్ జరిగింది. వీటిలో 250 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. బొంబాయి త్రివేంద్రాలలో పోలింగ్ మిమ్మరంగా వున్నది.

మధ్య బొంబాయిలో శివసేన, కొత్త కాంగ్రెసులకు చెందిన ఇద్దరి మధ్య మాటామాటాపెరిగి, ఘర్షణకు దారితీసింది. రాళ్ళు ఇటుకలు ప్రయోగించబడ్డాయి. షాపుల వారు దుకాణాలను మూసివేశారు. త్రివేంద్రం నియోజకవర్గంలో చిన్న కొట్లాట జరిగింది.

మహారాష్ట్రలో 50 శాతం పోలింగు

మహారాష్ట్రలో 16 పార్లమెంటరీ నియోజకవర్గాలలో నిన్న సుమారు 50 శాతం వోట్లు పోలయ్యాయి.

యంగ్‌టర్క్ వాయకుడు శ్రీ మోహన్ ధారియా పోటీచేస్తున్న పూనా నియోజకవర్గంలో 60 నుంచి 70 శాతం వరకు వోట్లు పడ్డాయి. నాసిక్‌లో 50 శాతం వోటర్లలో 40 శాతం వోట్లు పోలయ్యాయి. బృహత్తర బొంబాయి నియోజకవర్గంలో రామరావు వోట్లు మిమ్మరంగా పడ్డాయి.

నాగభూమిలో పోలింగు

పరిమాపం

కోహిమా, మార్చి 7: నాగభూమిలోని ఒకే ఒక పార్లమెంటరీ నియోజకవర్గానికి పోలింగ్ నిన్న పూర్తిఅయింది. ఆరు రోజులుగా జరిగిన ఈ పోలింగ్‌లో 50 నుంచి 60 శాతం వోట్లు పోలయినట్లు అంచనా వేశారు.

కేరళలో

కేరళలో కొట్టాయం నియోజకవర్గంలో 50నుండి 60 శాతంవరకు వోట్లు పోలయినయని తెలుస్తున్నది. గత పార్లమెంటరీ ఎన్నికలలో ఇదే నియోజకవర్గంలో 81 శాతం వోట్లు పోలయినాయి.

ఉదయం పోలింగ్ అంత చురుకుగా సాగలేదు. కొద్ది పోలింగ్ బూతులవద్ద మినహాయిస్తే ఎక్కడాకూడా వోటర్ల క్యూలు చెప్పుకోతగినంతగా లేవు. మహిళలు ఎక్కువ ఆసక్తి ప్రదర్శించారు.

కానరగోడ్, బదిగర, ముంజేరి, పాలఘాట్‌లలో 65 నుంచి 70 శాతం వోట్లు పోలయినాయి.

స్వల్ప సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా జరిగినట్లు అధికారికంగా తెలుస్తున్నది. పాలఘాట్ నియోజకవర్గంలో పోలింగ్ మిమ్మరంగా సాగింది.

ముకుందపురం నియోజకవర్గంలో 70 శాతం వోట్లు పోలయినాయి. ఉదయం పోలింగ్ మందకొడిగా సాగినా సాయంత్రం పోలింగ్ మిమ్మరంగా సాగింది. ఈ నియోజకవర్గం నుండి కొత్తకాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎ. సి. జార్జి పోటీ చేస్తున్నారు.

కంగనూరులో 80 శాతం వోట్లు పోలయినట్లు అంచనా. కొడకారా నియోజకవర్గంలో పోలింగ్ చాలా మందకొడిగాసాగింది.

—:o:—

ఆకునూరులో 89 శాతం పోలింగ్

గుడివాడ పార్లమెంటరీ స్థానానికి మమ్మరంగా పోలింగ్

గుడివాడ, మార్చి 7: గుడివాడ పార్లమెంటరీ నియోజకవర్గంలో మొత్తం 89శాతం వోట్లు పోలయినాయి. మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం స్వగ్రామమైన గుడివాడ నియోజకవర్గం మొత్తం మీద 69 శాతం వోట్లు పోలయినాయి. ముదినేపల్లి,ఉయ్యూరు శాసన సభ నియోజకవర్గాలలో 72 శాతం వోట్లు పోలయినాయి. గన్నవరం నియోజకవర్గంలో 70 శాతం, కైకలూరు 69 శాతం, కంకిపాడు 68 శాతం, మల్లేశ్వరం 67 శాతం, గుడివాడ 66 శాతం, గుడివాడ పట్టణంలో 61 శాతం వోట్లు పోయినాయి. (న్యూ.వి.)

ఉయ్యూరు నియోజకవర్గంలో చోరగుడి పోలింగ్ కేంద్రంవద్ద ఉదయం పాదజల్లు పడుతున్న అల్లిభావిపాలెం నుండి స్త్రీ వోటర్లు మూడు వందల మంది క్యూలో నిలబడి వున్నారు. స్త్రీలు వోటింగులో అధికంగా కనబడుతున్నారు.

—:o:—

ఓటు చేయని గ్రామం

పాట్నా, మార్చి 7: బగారియా పార్లమెంటరీ నియోజకవర్గంలోని మహేశ్వర గ్రామంలోని ధాధ్రా రెండు వేలమంది వోటర్లు మొత్తం వోటుచేయలేదు. ఇంతకుముందు ఎన్నికయిన అభ్యర్థి తన వాగ్దానాలను నెరవేర్చనందున వోటు చేయడం జరుగలేదని గ్రామాధికారి తెలిపారు.

లావోస్‌లో సెపాన్ పట్టణం సైగాన్ వశం

సైగాన్, మార్చి 7 : దక్షిణ వియత్నాం సైనిక దళాలు నిన్న మధ్యాహ్నం లావోస్ భూభాగంలో సరిహద్దుకు 27 మైళ్ల దూరంలో హెచామిన్ మార్గాల కూడలి స్థావమైన సెపాన్ అనే పట్టణంపై దాడి చేసి దానిని వశపరచుకున్నాయని సైనిక వర్గాల ద్వారా తెలిసింది.

పట్టణం వశం కావడానికి ముందు తీవ్రమైన పోరాటం జరిగిందని, బాంబులు పట్టణాన్ని దద్దరిల్లజేశాయని, పోరాటంలో కనీసం 200 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించారని 11 మంది పట్టుబడ్డారని కూడా ఈ వర్గాలు వెల్లడించాయి.

సైనికాధికారులతో ప్రధాని సమావేశం

పశ్చిమబెంగాల్ శాంతిభద్రతల పరిస్థితి

కలకత్తా, మార్చి 7 : ఢిల్లీకి వెళ్లడానికి ముందు రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితి విషయం సైనిక అధికారులతో రాజభవన్‌లో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్న చర్చించారు.

లెఫ్టినెంట్ జనరల్ అరోరా, మేజర్ జనరల్ పి. చౌధురీ చర్చలలో పాల్గొన్నారు.

యు పి లో మార్చి 10న ఫలితాల ప్రకటన

లక్నో, మార్చి 7 : ఉత్తరప్రదేశ్‌లోని 85 లోక్‌సభా స్థానాలలోను, 70 స్థానాల ఫలితాలను మార్చి 10వ తేదీనాడు ప్రకటించగలరనుకుంటున్నాము.

ఢాకాలో ఖైదీలపై కాల్పులు: పలువురు మృతి

కరాచీ, మార్చి 7 : తూర్పు పాకిస్తాన్‌లో ఢాకా సెంట్రల్ జైలులో తప్పించుకుని పోబోయిన ఖయిదీలపై రక్తకథటులు నిన్న కాల్పులు జరపగా కొన్ని డజన్లమంది ఖయిదీలు మరణించారని ఇంకా అనేకమంది గాయపడ్డారని ఇక్కడకు వార్తలు అందాయి.

ఈ సంఘటనపై అధికార ప్రకటన ఏదీ కూడా వెలువడలేదు. అంటే దాదాపు 100 మంది ఖయిదీలు మరణించడమో గాయపడడమో, తప్పించుకుని పోవడమో జరిగిందని పాకిస్తాన్ వార్తాసంస్థ పి. పి. ఐ. తెలియజేసింది.

జాతీయ శాసనసభ సమావేశం వాయిదా పడ్డ నికటవగా తూర్పు పాకిస్తాన్‌కో నాల్గవ రోజుగా నిన్న పనిపాటలు పూర్తిగా బంద్ అయ్యాయి.

—:o:—

గుంటూరులో ఆయుర్వేద కళాశాల

విద్యార్థుల సమ్మె

గుంటూరు, మార్చి 7: స్థానిక రామమోహన ఆయుర్వేద కళాశాల నిర్వహణను ప్రభుత్వం వెంటనే చేబట్టాలని కోరుతూ కళాశాల విద్యార్థులు రిలేనిరాహారదీక్షలు, నిరవధిక సమ్మె ప్రారంభించారు. రోజుకు ఇద్దరు విద్యార్థులు నిరాహారదీక్షలు జరుపుతున్నారు. త్వరలో ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించాలని విద్యార్థి సంఘం నిర్ణయించింది. రాష్ట్రంలో నాలుగు ఆయుర్వేద కళాశాలలు వున్నాయి.

—:o:—

వెల్లూరులో కొట్లాట

ఒకని మృతి

కొట్టాయం, మార్చి 7 : వైకోం సమీపంలోని వెల్లూరులో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, కేరళ కాంగ్రెస్ పార్టీల కార్యకర్తల మధ్య నిన్న సాయంకాలం జరిగిన సంఘర్షణలో గాయపడినవారిలో ఒకరు ఆసుపత్రిలో మరణించారు. తలకు బాగా దెబ్బ తగిలిన మరొకని ఆసుపత్రిలో చేర్చారు.

ఆంధ్రప్రదేశ్‌లో 120 కేంద్రాలలో వోట్ల లెక్కింపు

హైదరాబాద్, మార్చి 7 : రాష్ట్రంలో పార్లమెంటరీ మధ్యంతర ఎన్నికలలో పోలయిన వోట్ల లెక్కింపు ఈ క్రింది విధంగా జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల అధికారి ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు :—

"ప్రతి పార్లమెంటరీ నియోజకవర్గంలోను పోలయిన వోట్ల లెక్కింపు శాసనసభ నియోజకవర్గం వారిగా జరుగుతుంది. రెండు మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలలో మినహా మిగతా నియోజకవర్గాలలో సబ్ డివిజన్ స్థాయిలోనో తాలూకా స్థాయిలోనో వోట్లను లెక్కిస్తారు. రెండు, మూడు పార్లమెంటరీ నియోజకవర్గాలలో మాత్రం జిల్లా కేంద్రంలో లెక్కిస్తారు. రాష్ట్రంలోని 41 పార్లమెంటరీ నియోజకవర్గాలలోను 287 అసెంబ్లీ నియోజక వర్గాల వారిగా 120 కేంద్రాలలో 160 భవనాలలో లెక్కిస్తారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా లెక్కింపు జరిగిన తరువాత సహాయ రిటర్నింగ్ అధికారులు ఫలితాల పత్రాలను, ఇతర పత్రాలను పార్లమెంటరీ రిటర్నింగ్ అధికారులకు పంపిస్తారు. ఆ అధికారి తమకు అందిన పిస్టల్ బ్యాలెట్ వోట్లను లెక్కించి తరువాత తుది ఫలితాన్ని ప్రకటిస్తారు.

వోటర్ల జాబితాలలో లోపాలు

ఎన్నికల కమిషనర్‌కు

డా. టి. వి. ఎస్ చలపతిరావు లేఖ

విజయవాడ, మార్చి 7 : విజయవాడ తూర్పు, పడమర నియోజకవర్గాలలో వోటర్ల జాబితా చాలా లోపభూయిష్టంగా ఉందని యీ విషయమై దర్యాప్తు చేయించి సరిపోల్చాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికల లోపుగానైనా పరిచేయవలసిందిగా కోరుతూ శాసన సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ఎన్నికల కమిషన్, న్యూఢిల్లీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్య ఎన్నికల అధికారికి, కృష్ణా జిల్లా కలెక్టరుకు టెలిగ్రాములు ఉత్తరాలు పంపారు.

అంతేగాక ముఖ్యంగా ఒక్క కులం—బ్రాహ్మణులు— వారి వోట్లు చాలా మినహాయించబడ్డాయని పేర్కొన్నారు.

మొరాదాబాద్‌లో 24గంటల సేపుకర్ఫ్యూ

మొరాదాబాద్, మార్చి 7: రెండు పార్టీల కార్యకర్తల మధ్య మొన్న ఇక్కడ జరిగిన సంఘర్షణను పురస్కరించుకుని నిన్న 24 గంటల సేపు పట్టణంలో కర్ఫ్యూ విధించారు. ఇది రేపు తెల్లవారుఝామున 5 గంటలవరకు అమలులో వుంటుంది.

మొన్నటి సంఘటనలో ఇద్దరు మరణించారని, 20 మంది గాయపడినారని జిల్లా మేజిస్ట్రేటు చెప్పారు. ఇక వదిళగుర్తింపు సమస్యపై ఈ సంఘర్షణ చెలరేగింది.

మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసే మెజారిటీ

శ్రీ నిజలింగప్ప విశ్వాసం

న్యూఢిల్లీ, మార్చి 7—

కొత్త లోక్‌సభలో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ తమకు రావచ్చునని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. నిజలింగప్ప నిన్నిక్కడి పత్రికా విలేఖరులతో గోష్ఠిలో అన్నారు.

తమకు అన్న దానిలో ప్రధాన పార్టీల వారుమాత్రమే కాదని తమది వాలుగు పార్టీల ప్రధాన మాత్రమేకాదని, మైసూరులో సి. ఎస్. పి.తో కలసి అయిదు పార్టీలని, రాజస్థాన్, మహారాష్ట్రలలో బి. కె. డి.కూడా ఉన్నదని అన్నారు.

కాలం జరిగిన కొలది ఎక్కువమంది తమతో చేతులు కలుపగలరని అది మహత్తర కూటమిగా రూపొందగలదని అన్నారు.

—:o:—

డండంలో సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి మృతి

కలకత్తా, మార్చి 7: డండం శాసన సభా నియోజకవర్గం నుండి పోటీచేస్తున్న సంస్థా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పీయూషచంద్రఘోష్ నిన్న 24 పరగణాలు, హావ్రా జిల్లాలో జరిగిన అల్లరులలో మరణించారు.

మొన్నరాత్రి శ్రీ ఘోష్‌పై కొందరు దాడి చేసి గాయపరచారు. నిన్న ఉదయం ఆసుపత్రిలో ఆయన మరణించారు. ఈ సందర్భములో ఒకరిని అరెస్టు చేశారు. డండంలోను కలకత్తాలోని కొన్ని ప్రాంతాలలోను బంద్ జరిగింది. బ్రూమలు బస్సులుసరిగా తిరగలేదు.

—:o:—

మైసూర్‌లో తుది ఘట్టం పోలింగ్

న్యూఢిల్లీ, మార్చి 7: సంస్థాకాంగ్రెసుకు కంచుకోటఅయిన మైసూరు రాష్ట్రంలో లోక్‌సభ మధ్యంతర ఎన్నికలలో తుదిఘట్టం పోలింగ్ నేడు జరుగుతుంది. నేటి పోలింగ్‌తో ముగ్గురు కేంద్రమంత్రుల భవితవ్యమే కాకుండా కొత్తకాంగ్రెస్ నేత రాష్ట్రంలో ఎంతమొగ్గువున్నదన్న వంగతి కూడా తేలిపోతుంది. మైసూరులోని 14 నియోజకవర్గాలతోపాటు తమిళనాడులోని 13 పార్లమెంటరీ నియోజకవర్గాలలోను 78 శాసన సభానియోజకవర్గాలలోను జమ్మూ కాశ్మీర్‌లోని మిగిలిన ఒక నియోజకవర్గంలోను, మణిపూర్‌లో ఒక నియోజకవర్గంలోను త్రిపురలో రెండు నియోజకవర్గాలలో కూడా నేడు పోలింగ్ పరిసమాప్తమవుతుంది.మైసూరులో కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ కె. హనుమంతయ్య, విద్యామంత్రి శ్రీ వి. కె. ఆర్. వి.రావు, ఉపమంత్రి డాక్టర్ నలోజిని మహిషిలు పోటీచేస్తున్న నియోజకవర్గాలలో కూడా నేడు పోలింగ్ జరిగే వాటిలో వున్నాయి

వృద్ధమాతి ఓటింగ్

బెల్గాం, మార్చి 7: బెల్గాంలో చిక్కోడి నియోజకవర్గంలోని అంకిలి గ్రామంలో 103 సంవత్సరాల వృద్ధురాలు వోటువేసింది.

డి. ఎం. కె. పాలన కొనసాగటం తథ్యం

పుదుచ్చేరి ముఖ్యమంత్రి అభిప్రాయం

కరైకాల్, మార్చి 7: తమిళనాడులో డి. ఎం. కె. పాలన నిస్సందేహంగా కొనసాగుతుందని తమిళనాడులో పర్యటించిన మీదట, పుదుచ్చేరి ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ మారికార్ విలేఖరులతో మాట్లాడుతూచెప్పారు.

పుదుచ్చేరి నియోజక వర్గంలో ప్రగతిశీలక ఫ్రంట

ఇంటి స్వంత ఆవరణలో పెళ్లిపందిళ్లకు ఫీజులు

ఘంటశాల పంచాయతీలో వసూలు

ఘంటశాల, మార్చి 7: కొత్తపంచాయితీ తుమ్మంకింద ఇంటి ఆవరణలో వేసుకునే పెళ్ళి పందిళ్ళకుకూడా అప్రూవల్ ఫీజు వసూలు చేయవచ్చునేది స్థానిక పంచాయితీలో నెల్లడైనది.

పబ్లిక్ స్థలంలో పందిళ్లువేసినా, ఆక్రమణలుచేసినా, అప్రూవల్‌ఫీజు, ఆక్రమణ సొమ్ములు వసూలు సంగతి అందరికీ తెలుసు.కాని ఇంటి ఆవరణలోని స్వంత కాళీస్థలంలో పెళ్ళి పందిరి వేసినా ఫీజువసూలు ఇప్పుడీ పంచాయితీలో జరుగుతున్నది.

ఘంటశాల గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు కార్బన్‌కాపీయాద వ్రాయ స్తూరితో ఇచ్చిన అనుమతి పత్రంలో ఇలా వుంది:—

విషయము—బిల్డింగ్ రెగ్యులేషన్స్. ఘంటశాల పంచాయితీ. వివాహమందిరి. పర్మిషన్ యివ్వడమైనది.

పై నూరికో (ఆసామీఅర్జీ)నీవారుతెలిపిన ప్రకారం వివాహమందిరి వేసుకొనుటకు పర్మిషన్ ఇవ్వడమైనది. ఈ పర్మిషన్ కాల పరిమితి ఒక వారం రోజులు మాత్రము.

ఇలా పర్మిషన్ యిచ్చిన తరువాత పంచాయితీవారు ఎచ్చి ఆసామీ సొంత ఆవరణలోని పందిరిని కొలతలు కొలిచి, పెడ్యూలు రేట్లు రాబట్టిఫీజు వసూలు రసీదులు ఇస్తున్నారు. సుమారు నాలుగు గజాల వెడల్పు 16 గజాల పొడవుగల ఇంటిముందు ప్రహరీగోడలపల వున్న స్వంత కాళీస్థలంలో వేసుకున్న పెండ్లి పందిరికి అప్రూవల్ ఫీజుకింద ఏడు రూపాయలు వసూలుచేశారు. ఈ పందిరిలో సగ భాగం మామూలుగా ఎప్పుడూ ఇంటిముందర వుండేదే. కాగా కుసి—ఎడమ వైపులకువిపాం కోసం పెంపు చేశారు.

ఇలా స్వంత స్థలంలో వేసుకున్న పెండ్లి పందిరికి ఫీజువసూలు ఏర్పాటు కలదా అని విజయవాడ పురపాలక అధికారులతో విచారించగా వారు యిలా చెప్పారు:—

పబ్లిక్ స్థలంలో రోడ్లమీద, మున్సిపల్ స్థలాలలో పందిళ్ళు వేయడానికి అనుమతి కావాలి. ఫీజుచెల్లించాలి. కాని స్వస్థలంలో వేసుకునే పందిళ్ళకు అనుమతి, ఫీజు అనేది లేదు. పందిరి అనేది తాత్కాలికమైనది. భవనానికి సంబంధించినదికాదు.

అయినా బస్తీలలో కూడా అనులలో పెండ్లిపందిళ్ళ విషయంలో నీలలో అమలు జరుగదాన్ని విచిత్రంగా చెప్పుకుం

ఉద్యోగాల నివేదిక ఉత్పత్తులు ప్రొందివే నాలుగు పురపాలక సంఘ ఉన్నత పాఠశాలల్లోని దాదాపు 200 మంది ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతరులు నిన్న సాయంకాలం ఇక్కడ సమావేశమయినారు జూన్ ఒకటవ తేదీ నుంచి నాలుగు సెకండరీ పాఠశాల మూసివేతను నివారించడానికి నీలుగా గుడివాడ పురపాలక సంఘానికి రావలసిన అన్ని బోధనా గ్రాంట్లను విడుదల చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ వారు ఒక తీర్మానం ఆమోదించారు ఇంతకు ముందు చేసిన తీర్మానాన్ని పునః పరిశీలించవలసిందిగా పురపాలక సంఘాన్ని కూడా వారు అభ్యర్థించారు. అధికారులను కలసుకొని పరిస్థితులను నివేదించడానికి శ్రీ పి. అనంతశాస్త్రితో ఒక కార్యవర్గ సంఘం ఏర్పాటయింది. నిన్నటి సభకు శ్రీ ని. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు. (స్వ వి)

—o:o—

తెనాలి వస్త్ర వ్యాపారుల సంఘం

తెనాలి, మార్చి 7 : తెనాలి వస్త్రవ్యాపారుల సంఘం 26వ వార్షికోత్సవము శ్రీ త్రిపురమల్ల నరసింహం అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ కొమ్మూరు రాధాకృష్ణమూర్తి వార్షిక నివేదికను చదివారు. అమ్మకంపన్నులో ప్రభుత్వ విధానాన్ని విమర్శిస్తూ సర్వశ్రీ కొండేటి రోశయ్య (ఎం.ఎల్.సి.) కోశపూడి జ్వాలారావు, గొల్లపూడి చంద్రమౌళిశ్వరరావు (వైస్‌చైర్మన్)లుమాట్లాడారు. ఈక్రిందివారు నూతన కార్యవర్గంగా ఎన్నుకోబడ్డారు. అధ్యక్షులు శ్రీ కొమ్మూరు రామయ్య ఉపాధ్యక్షులు శ్రీ అడ్డిగిరి కోటేశ్వరరావు కార్యదర్శి శ్రీ నూకల చినవెంకటేశ్వర్లు సంయుక్త కార్యదర్శి శ్రీ యక్కల కృష్ణమూర్తి,సభ్యులు: సర్వశ్రీ కాజా కోటేశ్వరరావు బూర్గగడ్డ గుర్నాథం కొంటమీటి నాగేశ్వర్లు మట్టుపల్లి బసవేశ్వరరావు కొత్తమాసు లింగభద్రరావు, పోన్‌పలు సామ్రారు చిరబదయ్య కార్య [illegible] (స్వ వి)

డోన్‌లో కుట్టుపని కేంద్రం

కర్నూలు, మార్చి 7 : కర్నూలు జిల్లా డోన్ గ్రామంలోని మహిళా మండలిలో సమితి అధ్యక్షుడు శ్రీ కె. హరినర్సోత్తమరెడ్డి కుట్టుపని కేంద్రాన్ని ప్రారంభించారు. శాసన సభ్యుడు శ్రీ కె. వి. కృష్ణమూర్తి అధ్యక్షత వహించినారు. కుమారి సౌమలత నివేదికను సమర్పించారు. కుమారి శాంతమ్మ, శ్రీ కె. రాములింగయ్య ఇంకా తదితరులుకుట్టుపని కేంద్రమువలన కలిగే లాభాలను వివరించారు. (స్వ.వి.)

ఉత్తరప్రదేశ్ లో ఒక వోలంగు దృశ్యం.

మంగళగిరి—తాడికొండ రోడ్డుకు కేంద్రం నిధి

తాడికొండ, మార్చి 7: గుంటూరు అమరావతి రోడ్డులో ఎనిమిదవమైలునుండి తాడికొండ—పెదపరిమి— తుళ్ళూరు, రాయపూడి మీదుగా మంగళగిరివద్ద గుంటూరు విజయవాడ జాతీయ రహదారికి కలుపు 22 మైళ్ళ హైవేస్ రోడ్డును తారు రోడ్డుగా మార్చడానికి 24 లక్షల 90 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలియ ఎచ్చింది. ఇందునిమిత్తం కేంద్ర మంత్రి శ్రీ క్రొత్తరఘురామయ్య కృషి చేశారు.

రాయపూడి నుండి వెలగపూడివరకుగల సుమారు 7 మైళ్ళ రోడ్డు మెటల్ చేయడం జరుగు తుంది. ఇందువల్ల 30గ్రామాల వారికి సౌకర్యం కలుగు తుంది.

శ్రీయుతులు జి. రత్నయ్య ఎం. ఎల్. ఏ. దాసేటి సుబ్బారావు, దావినేని వెంకటసుబ్బయ్య మల్లెలశ్రీనాథచౌదరి, గోగినేని కనకయ్య (సభ్యులు ఈ రోడ్డు విషయంలో కృషిచేశారు.

వరద నివారణ నిధికింద తోడ్డ ఏడు లక్షలు మంజూరుకాబడిదింది. కొంతవరకు పని జరిగింది.

రైలు ప్రమాదానికి పరకులపై చర్య

కృష్ణాజిల్లా రైల్వే వినియోగదార్ల సంఘం డిమాండ్

విజయవాడ, మార్చి 7 ఇటీవల పెదఅవుటపల్లిదగ్గర మద్రాసు—హావురా మెయిల్, గూడ్సుకు జరిగిన సంఘటనకు కారకులయిన వారిపై వెంటనే కఠిన చర్య తీసికోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ కృష్ణాజిల్లా రైల్వే వినియోగదారుల సంఘం తీర్మానించింది. ఈ మధ్య వేళానికి శ్రీ సుంకర కనకారావు అధ్యక్షత వహించారు.

సమయస్ఫూర్తితో మెయిల్‌ను ఆపి ఎంతోమంది ప్రాణాలను కాపాడిన డ్రయివరును అభినందించారు.

సాహజిక న్యాయం పెంపొందే కృషి

విశాఖపట్నంలో ముఖ్యమంత్రి వివరణ

(స్వకీయ విలేఖరి)

విశాఖపట్నం, మార్చి 7 : అన్ని రంగాలలోను త్వరితగతిని అభివృద్ధి కృషి సాగుతున్నదని, సామాజిక న్యాయం కూడా పత్యక్షం పెంపొందాలని ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు.

సమాజంలో బలహీనవర్గాల పరిస్థితులు మెరుగు కావాలని వారి జీవన ప్రమాణం పెరుగుకావాలని ఆయన అన్నారు. సమాజంలోని బలహీన వర్గాలకు పరపతి సౌకర్యం సమకూర్చడానికి బ్యాంకులు జాతీయంచేయడం జరిగిందన్నారు. సన్నకారు రైతులకు, పారిశ్రామిక వేత్తలకు పరపతి సౌకర్యం సమకూర్చడంలో వాణిజ్య బ్యాంకులు సహకార బ్యాంకులు ముందుకు రావాలన్నారు. వారికి పెట్టుబడిగా యిచ్చిన ప్రతి పైసా వడ్డీతో సహా తిరిగి చెల్లించడం జరుగుతుందన్నారు. మారుమూల రైతుల, వ్యవసాయ కూలీల అభివృద్ధి సంస్థకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు. మధ్యంతర ఎన్నికల విషయం కూడా శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రస్తావించారు.

ప్రణాళిక సహకార శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ బి. డి. ఆర్. విటల్ అధ్యక్షత వహించారు. లంబాటి పథకం నల్గొండ జిల్లాలో ప్రారంభించడం జరిగిందన్నారు. శ్రీకాకుళం, కడపజిల్లాలలో వ్యవసాయ కూలీల, సన్నకారు రైతుల ప్రయోజనంకోసం పథకాలు మంజూరు చేయడం జరిగింది.

గ్రామీణ రంగం అభివృద్ధి, వ్యవసాయ రంగంలో అభివృద్ధి సమాజంలోని బలహీన వర్గాలకు చేరడంలేదన్నారు. ప్రతి పథకానికి ఎంద్రం కోటి రూపాయలు యిస్తే సహకార వాణిజ్య బ్యాంకుల ద్వారా రెండు రెండున్నర కోట్ల రూపాయలు సమకూర్చవలసి ఉందన్నారు. గ్రామీణ నిరుద్యోగత గ్రామీణ ప్రాంతాలకు మాత్రమే పరిమితం కావాలి దానిని గ్రామీణ ప్రాంతాలలోనే పరిష్కరించాలని శ్రీ విటల్ అన్నారు.

దేశంలోగల 40 పథకాలలోను విశాఖపట్నం జిల్లాకు ఒకటి లభించిందని కలెక్టరు శ్రీ ఎస్. ఎస్. ఆచంట అన్నారు. వచ్చే మూడు సంవత్సరాలలోను మూడు తాలూకాలలో మూడు కోట్ల రూపాయల ఖర్చు కెడ్తారన్నారు. లక్ష్యమందికి ప్రయోజనం సమకూరుతుందన్నారు. నాలుగవేల ఎకరాల పొలానికు 20 లక్షల రూపాయలు కేటాయించారు. కోళ్ల పెంపకానికి 40 లక్షలు, బారులకు 20 లక్షలు, బావులు, రోడ్లు, తటాకాలు వగైరాల మరమ్మతులకు 17 లక్షలు కేటాయించారు.

ఉక్కు ఫ్యాక్టరీ నెలకొల్పడం వల్ల విశాఖపట్నంకు లక్షన్నర జనాభా వస్తారన్నారు. విశాఖపట్నం జీవన వ్యయం తక్కువగా ఉండే విధంగా చూడాలని కలెక్టర్ అన్నారు.

రాజమండ్రిలో సూపర్ బజార్

రాజమండ్రి, మార్చి 7: రాజమండ్రి పురపాలకసంఘం సాధారణ సమావేశం నిన్న సాయంకాలం శ్రీ పేతుల వీరభద్రరావు అధ్యక్షతన జరిగింది. మొత్తం 64 చర్చనీయాంశాలలో హెచ్చు అంశాలపై ఏకగ్రీవంగా తీర్మానాలు తీసుకొన్నారు.

సహకార సూపర్‌బజార్ ఏర్పాటు, ప్రత్యామ్నాయ మార్గాన్ని ఏర్పాటు చేయడంద్వారా ఘట్టపి రైల్వే వారధి బిడ్డి ప్రక్క రోడ్డును మూసివేయడం మొదలైనవి ఇందులో వున్నాయి. జర్నలిస్టుల కాలనీకి నుంచి నీటి సరఫరా పథకాన్ని కూడా ఆమోదించారు.(స్వ.వి)

గుండెజబ్బు నివారణకు కృషి

విజయవాడలో "లక్ష్మీ ట్రస్టు అండ్ హార్టు పౌండేషన్ స్థాపన

విజయవాడ, మార్చి 7 : నానాటికి పెరిగిపోతున్న గుండెజబ్బులను నిరోధించి నివారించటానికి, పరిశోధనలు జరిగి వ్యాధి నివారణం చేసి ప్రజాసేవ చేయటానికి యిక్కడ లక్ష్మీ ట్రస్టు అండ్ హార్టు పౌండేషన్ అనే సంస్థ ఏర్పాటయింది.

జాతీయోద్యమంలో పాల్గొని ప్రజాసేవారంగంలో అత్యంత శ్రద్ధభక్తులతో సేవచేయుచున్న రాజ్యసభ సభ్యులు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు యీ ట్రస్టుకు మూలస్థాపకులు.

శ్రీయుతులు డా. పిన్నమనేని వెంకటేశ్వరరావు, డా. పిన్నమనేని నరసింహారావు, ఏ. చంద్రశేఖర రావు యీ సంస్థకు ట్రస్టీలు.

నష్టం రాకుండా, లాభాపేక్ష లేకుండా వ్యాధులకు ముఖ్యంగా గుండెజబ్బులకు రోగ నివారణం చికిత్సలకై కార్డియాలజీ క్లినిక్ వంటి సమాజ సేవ సంస్థలను స్థాపించటం, గుండెజబ్బు గల వారికి పునరావాస కేంద్రాలు నిర్వహించటం, యీ వ్యాధి గురించి పరిశోధనలు చేసే వైద్యులకు గ్రాంటు సమకూరటం, గుండె జబ్బుల నివారణంలో శాస్త్రీయ విజ్ఞానాన్ని అందచేయటం ఈ విజ్ఞానాన్ని పెంపొందించటానికి గోష్ఠులు, పునశ్చరణ తరగతులు నిర్వహించటం, ఈ వ్యాధి నివారణకు అవసరమైన యంత్ర పరికరాలను సేకరించి ప్రభుత్వంగాని, ప్రయివేటు సంస్థలుగాని, వ్యక్తులుగాని నిర్వహిస్తున్న వైద్య శరిశోధనా చికిత్సా సంస్థలకు కానుకగా యివ్వటం మొదలైన మహాదాశయాలతో యీ లక్ష్మీ ట్రస్టు అండ్ హార్టు పౌండేషన్ స్థాపింపబడింది.

ఈ ప్రజాసేవ సంస్థ సహాయార్థం బసంత్ టాకీసులో అశోక్ మూవీస్ వారి పవిత్ర బంధం చిత్ర ప్రీమియర్ షో ద్వారా 5 వేల రూపాయలు సేకరించబడింది. చిత్ర నిర్మాత శ్రీ గోవిందరాజన్, దర్శకులు శ్రీ వి. మధుసూదనరావు యీ ప్రదర్శనానికి హాజరై, యీ ప్రదర్శనం ద్వారా 'లక్ష్మీ ట్రస్టు అండ్ హార్టు పౌండేషన్' సంస్థకు ఉదారభక్తిగా సేవ చేయుకలిగినందుకు కృతజ్ఞత ప్రకటించారు.

సంస్థ తరపున శ్రీ గండూరి మురళీకృష్ణ, కృతజ్ఞత తెలుపుతూ శ్రీయుతులు గోవిందరాజన్, వి. మధుసూదనరావులు 'యూ ప్రీమియర్ షో అదారూన్ని విరారంగా సంస్థకు యిచ్చినందుకు ధన్యవాదాలు సమర్పించారు.

ఋతువంటి ఒకటి రెండు సోల్ సల్ ట్రస్టు అవసరాలకు అనువైన విధులు సమకూరవని, ఉదారులైన దాతలు విరాళాల రూపంలో సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. బసంత్ టాకీసు యజమాని శ్రీ చిత్రం నిర్మాత, దర్శకులను పుష్పగుచ్ఛాలు సమర్పించారు.

—o:o—

ఇక్కట్లలో ఒక ఇంట దొంగ

విశాఖపట్నం, మార్చి 7 : శ్రీకాకుళం జిల్లా పెద్దపాలెం రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీ కోదండరామిరెడ్డి ఇంటిలో నేటి తెల్లవారు ఝామున సాయుధులైన పదిమంది ప్రవేశించారు. వారు ముందుగా శ్రీ రెడ్డి తల్లి నిద్రిస్తున్న గదిలో ప్రవేశించారు. ఆమె ఒక శిబువు నిద్రిస్తున్నారు. ఆమె నెక్లెసు లాగుకున్నారు. తరువాతి వారు శ్రీ కోదండరామిరెడ్డి నిద్రిస్తున్న గదిలో ప్రవేశించగా శ్రీ రెడ్డి కేకలు పెట్టగా వారు పరారయినారు. వారు నక్సలైట్లయ్యుంది రాజకీయపార్టీకి చెందిన అల్లరిమూకా అయ్యవచ్చు అధికారులు చెప్పలేకుండా ఉన్నారు.

ఆకాశవాణి ♦ దినఫలం ♦

తెలుగులో వార్తలు: ఉ. 7.00 మ.1 50.సా.7.00ఆంగ్లంలో వార్తలు: ఉ. 7.40, 8.15 మ. 1.30, సా. 6.00 రా. 9.00, 10.30.

మంగళవారం, మార్చి 9

హైదరాబాద్-ఎ

(405.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.50 స్తుతిమాల 7.15 చిత్రసీమ 7.30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయోలిన్ 8.30 విజయవాడవలె

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు12.05 చిత్రసీమ 12.20 హిందీ పాటలు12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 చిత్రసీమ

సా. 5.30 శంకరరావు: సితార్ 6.30 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7.30 ఎస్. ఎల్. ఎస్. శాస్త్రి: వయోలిన్ 8.00 పరిచయ పత్రం 8.30 మీరు కోరిన పాటలు 9.15 విజయవాడవలె 10.35 జనగణమన.

హైదరాబాద్-బి

(217.4 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి సంగీత్ 6.45 రంజాన్‌ఖాన్: పాడంగి7.15 విద్యార్థులకు

మ. 2.00 శాస్త్రీయ సంగీత్ 2.20 శాస్త్రీయసంగీత్ 2.30 స్త్రీల కార్యక్రమము

సా. 5.30 హిందూస్తానీ సంగీతం, లలిత సంగీతం, ఫిల్మ్‌గానే 8.30 సుగంధసంగీత్ 9.00 ఫిల్మ్‌గానే 10.30 జనగణమన.

మద్రాసు-డి

(357.1 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 లయ విన్యాసం 7.30 వాద్యబృందం7.45 సంగీత శిక్షణ 8.30 చాగంటి గంగరాజు: వయోలిన్

మ. 11.45 ఉన్నత పాఠశాలలకు 12.05 చిత్రతరంగిణి 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 వనితావాణి 1.40 వసిడివంటలు

సా. 5.30 చాగంటి గంగరాజు:వయోలిన్ 5.55 స్థానిక ప్రకటనలు 6.05 ప్రాంతీయ వార్తలు 6.15 పురాణకాలక్షేపం 6.30 కల్పలత 7.15 పంటసీమలు 7.45 యువ భారతి 9.15 మొక్కపాటి నాగేశ్వరరావు: వీణ 10.35 జనగణమన.

మద్రాసు-ఎ

(416.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.45 సంగీత మృతం 7.30 డి. కె. జయరామన్ 8.45 చిత్రగానం 9.15 వాద్యసంగీతం 9.30గణ 10.00 ఆర్. శ్రీనివాస్ 10.30సామాజిక

సా. 11.55 మానా సెయిదిగల్12.00 జి. వనజ 1.30 అత్తగానం

సా. 5.30 సంగీత పాటలు 6.30 వాద్యసంగీతం 6.45 చిత్రగానం 8.0 ఆటల సమీక్ష 8.15 ఆర్. శ్రీనివాస్9.15 మహారాజపురం సంతానం 11.00 జనగణమన

మాతన వ్యవహారాలకు — మార్చి 8 సోమవారం—తిథిమంచిదికాదు. రాత్రి గం 9.36 వరకు నక్షత్రం మంచిది. తరువాత మంచిదికాదు. 9 మంగళవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు.

ప్రయాణాలకు—మార్చి 8 సోమవారం—తిథి మంచిదికాదు. రాత్రి గం 9.36 వరకు నక్షత్రం మంచిది. (రాత్రియోగం మంచిది) తరువాత మంచిదికాదు. (సౌమ్యయోగం మంచిది.) తి మంగళవారం—తిథి మంచిది. నక్షత్రం మంచిదికాదు. (ఆనందయోగం మంచిది.)

(వర్జ్యమును, దుర్ముహూర్తమును గమనించవలెను.)

జన్మదినఫలం— మార్చి 8— ఈ సంవత్సరం వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు క్రమ మీద నెరవేరతాయి. ఇది వరకు మీ తెలివి ముభావంగా వున్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఉద్యోగంలో అనుకూలమైన మార్పులు వస్తాయికాని మొగమా లాకు లోంగిపోవడం వలన ముమ్ముందు యిబ్బంది కలుగుతుంది. ప్రయాణాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ఆరోగ్యం బాగుపడుతుంది. కుటుంబ వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. తీర్థయాత్రలు చేస్తారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

8-3-71 సోమవారం

క. సం. 1892 పాల్గుణ మాసం 17

మేషం

అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. సజ్జనసాంగత్యం లభిస్తుంది. భరణీనక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

అధికారులవలన జరుగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరతాయి. రాజకీయ వ్యవహారాల్లో అనుకూలత లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. కృత్తికా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మిథునం

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. ప్రయాణాలు వాయిదా పడతాయి. పునర్వసూ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కర్కాటకం

లౌకికవ్యవహారాలు అన్ని వ్యవహారాల్లోను అనుకూలంగా సాధించగలరు. సాటివారి గౌరవం లభించగలదు. వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. పుష్య మీ నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

సింహం

కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. దైవకార్యాలు నెరవేరతాయి. పుబ్బానక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కన్య

వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సమయానికి ఏదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. నూతన విషయాలను తెలుసుకుంటారు. హస్త నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరము.

తుల

వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. ప్రయాణాలు చేస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. విశాఖ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

వృశ్చికం

ఈ దినం మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందగలదు. అనూరాధా నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

ధనుస్సు

కొన్ని వ్యవహారాల్లో ఆందోళనకు గురికాగలరు. ఉద్యోగములో కార్యభారం పెరుగుతుంది. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. పూర్వాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

మకరం

ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరతాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. విలాస వస్తువులు కొంటారు. ఆరోగ్యం బాగుంటుంది. ఉత్తరాషాఢ నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగా ఉంటుంది.

కుంభం

ఇతరులమీద ఆధారపడి ఏ వ్యవహారమూ ప్రారంభించడం తగదు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. అడంబరం కోసం వ్యయం చేస్తారు. శతభిషా నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

మీనం

వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. నూతన విషయాలను తెలుసుకుంటారు. ఆరోగ్యం బాగుంటుంది. ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

—మహేష్.

—o:o—

భీమవరం, మార్చి 7 : తూనికల కొలతల శాఖ ప్రచార వారోత్సవం ఇటీవల ఇక్కడ జరిగింది. శ్రీ ఎన్. సత్యనారాయణరాజు ఉన్నత సభకు అధ్యక్షత వహించారు.

తూనికల కొలతల శాఖ ఇన్‌స్పెక్టరు శ్రీ జి. ఎన్. శర్మ శాఖవారు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను వివరించారు. వివిధ రకములయిన తూనికల కొలతల సాధనాలను ప్రేక్షకులకు ప్రదర్శించారు.

టివియస్‌వారి బాడీనిర్మాణపు సంస్థ వారి నైపుణ్యపు లాభాలను కలిగించి- సరసమైన ధరలకు మంచి బాడీలను నిర్మిస్తారు- మీకు



టివియస్‌లో మేము సంవత్సరానికి 1000 లంక్లకు బాడీలను నిర్మిస్తాము. మా 45 సంవత్సరముల కల్పనాపూర్వకమైన బాడీ నిర్మాణపు అనుభవంలో కొనాదారుల అవసరాలకు అనుగుణ్యంగా బాడీలను నిర్మించడంలో నైపుణ్యాన్ని సంపాదించాము. మా పరిశోధన అనుభవములవలన అతి పొదుపుగా పనిచేసే విధానమును నేర్చుకోగలిగాము.

టివియస్‌లో మేము ఉపయోగించే వస్తుసామగ్రికి, పనికి జాగరూకత వహిస్తాము కర్ర వంగిపోకుండా ఈరదెట్టి బాగా విధానింపబడిన కర్రనే వుపయోగిస్తాము. తుప్పు నిరోధకముగా నుండుటకు ఉక్కు రేకులను మేమే పాస్పేటు చేస్తాము. ప్రతి బండికూడా ఇచ్చేముందు బలిష్టతకు మన్నికకు పరీక్షకోలపబడుతుంది. ప్రత్యేక అభిమన్నత విధానము ప్రత్యేక అవసరాలకు బాడీలను నిర్మిస్తుంది— డిజైనులను ఎప్పటికప్పుడు మార్పులకు నిర్మాణక మనస్సులను పరిశోధిస్తూంటుంది.

టివియస్ బండ్ల బాడీలు తేలికగా వుండి ఇందనపు ఖర్చులు తగ్గిస్తాయి. దిట్టంగావుండి కచ్చారోడ్డుమీద పాకులను మనుషులను తట్టుకొనేటట్టు వుంటాయి పిల్లకాడ్డీ బాగా మన్నుతాయి.

టివియస్‌ను మీరు విశ్వసించవచ్చు

భారతదేశపు బాడీ నిర్మాణక సంస్థలలో పెద్దది

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, మదురై

(టివియస్ కంపెనీలకు చెందిన అంగవస్త్ర)







మాది టివియసిను విశ్వసించగలరు

ఏలూరు మునిసిపాలిటీ ప్రకటన

ఇప్పటివఱకు సవరించబడిన 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీలచట్టము యొక్క సెక్షన్(83) ననుసరించి ఇందుమూలముగా యీవన్మందికి తెలియజేయునది యేమనగా ఏలూరు మునిసిపల్ కవున్సిలువారు తమ తీర్మానము నెంబర్లు 139 ది 7—7—70న్నూ, నెం. 228 ది 22—8—1970 మరియు నెం. 266(ఎ) ది. 17—10—1970న్నూ, మరియు తీర్మానము నెం. 362 ది. 18—11—1970లలో మునిసిపల్ సరిహద్దులలో గల ఇండ్లు, భాళీస్థలములు, మరియు వ్యవసాయ భూములు కాని, భాళీస్థలములపైనను (కాపిటలు) మూలధనపు విలువపైనను, సాంవత్సరిక అద్దె విలువ పైనను మునిసిపాలిటీల చట్టములోని సెక్షను (81) (85) మరియు (91) ఎ ననుసరించి ది. 1—4—1971 నుండి అర్ధసంవత్సరపు ప్రాతిపదికపై ఆస్తి పన్నులు విధించుటకు ప్రతిపాదించి ఉన్నారు. ఇట్టి ప్రతిపాదన ఉద్దేశ్యమును సదరు చట్టములోని 81 (2) సెక్షనులోని మొదటి ప్రొవిజో మేరకు స్థానికముగాను మరియు 1—12—1970 తేది గల ఆంధ్రపత్రిక దినపత్రికలోను ప్రకటించబడి అట్టి ప్రకటన తేదినుండి ఒక నెలలోగా (30 దినములు) పన్ను అభ్యంతరములు కవున్సిలు వారిచే పరిశీలించబడునని తెలుపడమైనది.

సదరు ఆస్తిపన్ను విధింపు విషయమై, సకాలములో వచ్చిన ఆక్షేపణలు, అభ్యంతరములను కవున్సిలువారు విశదముగా విచారించి తమ తీర్మానము నెంబరు 480 ది. 1—3—71లో ది. 1—4—1971వ తేదీనుండి తిరిగి ప్రకటన చెయు వరకు ఈ క్రింది కనుపరచిన షెడ్యూళ్లలో విశదీకరించిన మేరకు ఆస్తిపన్నులు అర్ధసంవత్సరపు ప్రాతిపదికపై ఏలూరు మున్సిపలు యేరియాలో విధించుటకు తీర్మానించియున్నారు.

షెడ్యూలు

1965 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము యొక్క సెక్షన్లు (85) మరియు (87) లను అనుసరించియున్నూ మరియు సదరు చట్టము క్రింద జారీ కాబడిన ప్రభుత్వ ఉత్తర్వులు యం. యస్. నెం.41 యం. ఎ. ది. 25—1—1968 మరియు యం. యస్. నెం. 667 యం. ఎ. ది. 13—8—1969 తేదీలలో జారీ అయినప్పటి వరకు సవరించబడిన రూల్సు అనుసరించిన్నూ ఏలూరు మునిసిపలు సరిహద్దులలోని భాళీ స్థలములు అన్ని రకముల కట్టడములు (ఇండ్లు వగయిరాలు) మరియు కట్టడములచే ఆక్రమించబడి లేదా అనుకుని యున్న మరియు చేర్చబడిన స్థలములపైన ది. 1—4—1971 నుండి ప్రతి అర్ధ సంవత్సరమునకు విధించుటకు తీర్మానించిన ఆస్తిపన్ను రేట్ల వివరము.

1 వ భాగము

సెక్షను 85 (2) క్రింద కట్టడములపైనను, స్థలములపైనను, లేక రెండింటి పైనను, మూలధనపు విలువపైన నూటికి అర్ధ సంవత్సరమునకు నిర్ణయించిన ఆస్తిపన్ను.

క్రమ సంఖ్య	మూలధనపు విలువ	సాధారణ పన్ను	పారిశుధ్య పన్ను	నీటిపన్ను	మురుగు నీటిపన్ను	లైటింగ్ పన్ను	మొత్తం నూటికి
1.	రూ.1 నుండి 10000 వరకు.	0.20	0.07	0.11	0.09	0.03	0.50
2.	రూ. 1000 నుండి 25000 వరకు	0.23	0.08	0.14	0.11	0.04	0.60
3.	రూ.25001 నుండి 50000 వరకు	0.27	0.09	0.16	0.13	0.05	0.70
4.	రూ.50001 నుండి అపైబడి విలువగలవానికి	0.29	0.10	0.17	0.14	0.05	0.75

2 వ భాగము

సెక్షను 85 (2) (ఎ) క్రింద కట్టడములపైన, స్థలములపైన లేక రెండింటి పైన సాంవత్సరిక అద్దె విలువపైన గ్రేడులవారిగా యీ దిగువ నుదహరించిన రేట్ల ప్రకారం ఆస్తిపన్ను విధించబడును.

సంవత్సరపు అద్దె విలువలో అర్ధసంవత్సరమునకు నూటికి విధించబడు పన్ను రేట్లు.

క్రమ నెం.	పన్నుల వివరము	మొదటి శ్రేణి రూ.1 నుండి 1200 అద్దె విలువ	రెండవ శ్రేణి రూ.1201 నుండి రూ.3600 వరకు	మూడవ శ్రేణి రూ.3601 నుండి రూ.6000 వరకు	నాల్గవ శ్రేణి రూ.6001 నుండి ఆ పైన విలువకు
1.	సాధారణ పనులకు	5¼	5¼	5¼	5¼
2.	పారిశుధ్యమునకు.	3¼	3¼	3¼	3¼
3.	నీటి సరఫరాకు.	2¾	2¾	2¾	2¾
4.	మురుగునీటిపారుదలకు	2	2	2	2
5.	లైటింగ్ పనులకు	1¼	1¾	2	2¼
	మొత్తము	14½	15	15¼	15½

3 వ భాగము

సెక్షను 85 (3) అనుసరించి మరియు ప్రభుత్వమువారి ఉత్తర్వులు యం. యస్. నెం. 41 ఎం. ఎ. తేది 25—1—1968 ననుసరించి, ఇండ్లకు అనుకొనిన స్థలములు, మరియు వ్యవసాయమునకు ఉపయోగించు భూములు మినహా భాళీ స్థలములపైన యీ క్రింద సూచించిన మేరకు మూలధనపు (కాపిటలు) విలువపై పన్ను విధించబడును.

క్రమ నెం.	పన్నుల వివరములు	మూలధనపు విలువపై నూటికి అర్ధ సం. నకు విధించబడు పన్ను.
1.	సాధారణ పనులకు	0—25
2.	పారిశుధ్యపు పనులకు	0—06
3.	నీటి సరఫరా	0—13
4.	మురుగునీటి కాల్వలకు	0—12
5.	లైటింగు పనులకు	0—06
	మొత్తము	0—62

విద్యాపన్ను :— ప్రాథమిక విద్యా చట్టము సెక్షను 34 మరియు 35 ప్రకారము అన్ని తరగతుల ఆస్తిపన్నులపై అర్ధ సంవత్సరమునకు 16 శాతము విద్యాపన్ను విధించబడును.

లైబ్రరి సెస్సు :— పై విధముగా విధించబడిన ఆస్తిపన్ను మొత్తములో ప్రతి రూపాయకు 0—04 పైసల గ్రంథాలయ సెస్సు ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ చట్టము ననుసరించి విధించబడును.

ఆస్తిపన్నుపై సర్చార్జి :— ఆంధ్రప్రదేశ్ (అర్బన్ యేరియా) భవనములపైన సర్చార్జి చట్టము 1958లో నిర్ణయించిన రేట్ల చొప్పున పై విధముగా విధించబడిన ఆస్తిపన్ను మొత్తముపై సర్చార్జి విధించబడును.

మినహాయింపులు :— 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ పురపాలకసంఘముల చట్టము సెక్షను 88 (3) ప్రకారము ఏ కట్టడము, లేక స్థలము యొక్క మూలధనపు విలువ రూ. 400 కుంచని గృహములకున్నూ మరియు రూ. 36 ల సాంవత్సరిక బాడుగ విలువకు మించని బాడుగ గృహములకున్నూ ఆస్తిపన్ను మినహాయించబడును. కాని సదరు [illegible] ఎలాంటి స్థంభ కట్టడములు గాని లేక స్థలములుగాని లేక వృత్తి పన్ను [illegible] లేక ఆదాయపు పన్ను చెల్లించనట్టివాడుగాగాని అయి ఉండవలెను. ది. 15—8—1969 తేదీ గల నెం. 677 గల ప్రభుత్వపు ఉత్తర్వులలో జారీ చేయబడిన 3 (1) నిబంధనలోని పట్టిక యందు గల ప్రభుత్వమువారు నిర్ణయించిన రేట్ల ప్రకారమున్నూ పెచ్చు తగ్గులు గల రేట్ల నిష్పత్తిలో గరిష్ఠ రేట్ల ప్రకారము భవనముల మూలధనపు విలువ నిర్ణయించబడును.

ఈ ప్రకటన మూలంగా లోగడ దీనికి సంబంధించిన ప్రకటనలన్నియు సరిగ్గ జేయబడి దీనిలో సుదహరించిన రేట్లను కవున్సిలువారు ధృవీకరణ చేసినందున తిరిగి సవరించు వరకు పై సుదహరించిన రేట్లు అమలులో ఉండునని తెలియపర్చడమైనది.

(సం.) జి. రామమూర్తి,
సెక్రెటరి,
ఏలూరు మున్సిపాలిటీ.

ఏలూరు,
2—3—1971.

రెండు కిలోమీటర్లు నడిచివచ్చి ఓటుచేసిన 104 ఏళ్ల వృద్ధురాలు

కటక్, మార్చి 7. ఈ పట్టణంలోని గంగామందిర్ ప్రాథమికోన్నత పాఠశాలలో వోట్లు వేయడానికి నిన్న పదిమంది అంధులు వచ్చారు. వారిలో ఆరుగురికి వారి సొంత మనుష్యులు తోడ్పడ్డారు. మిగతా నలుగురికి పోలింగ్ అధికారితోడ్పడ్డారు.

పట్టణ శివార్లలోనికుష్ఠు వ్యాధి చికిత్సా కేంద్రంలో ఉన్న 70 మంది రోగులలో సుమారు 30 శాతం మంది నిన్న వోటు చేశారని అధికార వర్గాల వారు తెలియజేశారు.

పెళ్ళిళ్ళపిల్ల ఆటంకం

ఒరిస్సాలోని కనీసం ఒక జిల్లాలో పెళ్ళిళ్ల మూలంగా బహు తక్కువ మంది వోట్లు వేయడానికి వచ్చారు.

గిరిజనులు అధికంగా ఉన్న కెవుంజార్ జిల్లాలో ఈ పరిస్థితి ఏర్పడింది. గిరిజనులలో ఇది వివాహాల సీజనుగా తయారు అయింది. ఈ కారణంగా పోలింగ్ చాలా తక్కువగా జరిగినట్లు అధికార రీత్యా అందిన వార్తలు తెల్పుతున్నాయి.

అసాధారణమైన జన్మదినోత్సవం

ఒరిస్సా నాయకుడు శ్రీ బిజుపట్నాయక్ 55 వ జన్మదినోత్సవం నిన్న అసాధారణంగా గడిచి పోయింది.

శ్రీ పట్నాయక్ ఉత్కళ కాంగ్రెసు—రాష్ట్రంలో మూడవ కాంగ్రెసు పార్టీ—అధ్యక్షుడు. ఆయన ఈ ఎన్నికలలో ఒక పార్లమెంటు స్థానానికి నాలుగు శాసనసభా స్థానాలకు అభ్యర్థిగా నిల్చున్నారు.

జన్మదినోత్సవం రోజున శ్రీ పట్నాయక్ భువనేశ్వర్‌లోని ఉండిసియారంపే అక్కడ శాసనసభ స్థానానికి జరుగుతున్న ఎన్నికలకు ఆయన ఎంత ప్రాముఖ్యం ఇస్తున్నారో తెలుస్తున్నది. భువనేశ్వర్ శాసన సభాస్థానానికి శ్రీ పట్నాయక్ ఒరిస్సా ప్రముఖ నాయకుడు డా. హరేకృష్ణ మెహతాలపై పోటీ చేస్తున్నారు.

రాయ్‌బరేలీలో 104 ఏళ్ళ వృద్ధురాలి ఓటు

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పోటీ చేస్తున్న రాయ్‌బరేలీ నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రంలో 104 సంవత్సరాల వయస్సు గల ఒక వృద్ధురాలు నిన్న వోటు చేసింది.

ఆమె తన బంధువులతోడ్పాటుతో రెండు కిలో మీటర్ల దూరం నడిచి పోలింగ్ కేంద్రానికి వచ్చింది.

చైల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని నుంజన్ పూర్ పోలింగ్ కేంద్రానికి బబ్బుతో ఉన్న ఒక వ్యక్తిని స్ట్రెచర్ మీద పడుకో పెట్టి తీసుకు వచ్చారు.

99 శాతం ఓట్లు పోలయిన కేంద్రం

జైపూర్, మార్చి 7. రాజస్థాన్‌లోని జాన్‌జాన్ నియోజకవర్గంలోని విలావర్ పోలింగ్ కేంద్రంలో 99 శాతం మంది వోటర్లు నిన్న వోట్లు వేశారు. రాష్ట్రంలో నిన్న జరిగిన రెండవ దశ పోలింగ్‌లో మరెక్కడా ఇంత హెచ్చు శాతం వోట్లు పోలు కాలేదు.

హిందౌన్ నియోజకవర్గంలోని ఖుర్ నగర్‌లో బహు తక్కువ శాతం వోట్లుపోలయ్యాయి. అక్కడ 8.5 శాతం మంది వోటర్లు మాత్రమే వోట్లు వేశారు.

దూరంపై ఓటు ముద్ర వేసుకున్న స్త్రీ ఓటరు

అల్వార్ నియోజక వర్గంలోని రామ్‌గంజ్ నుండి పోలింగ్ కేంద్రానికి నిన్న వోటు చేయడానికి వచ్చిన ఒక బంజారా స్త్రీ బాలట్ పత్రం మీద కాక, తన మదిటిపై ముద్ర వేసుకున్నదని ఎన్నికల అధికారులు తెల్పారు. నిన్న వోటు వేసిన చాలామంది బంజారా స్త్రీలలో ఈమె ఒకరు.

విచిత్ర సంప్రదాయం

జగదల్పూర్, మార్చి 7. బస్తర్ ప్రాంతంలోని ఒక గ్రామంలో భార్యలేని వ్యక్తి ఎవరికీ దేహవ్యవహారాలలో కల్పించుకునే అధికారం ఈ సుధ్యంతర ఎన్నికలవరకు లభించలేదు. వివాహితులు మాత్రమే వోటు చేయడం ఇంతవరకు వారి సాంప్రదాయంగా ఉంది.

అయితే ఈ మారు కిషన్— నర్మదా ప్రాంతంలోని మంగనగర్‌వద్ద కొద్ది మంది అవివాహితులకు వోటు చేసేందుకువారి పెద్దలు అధికారం ఇచ్చారు.

అయితే వారు తమకు తాపై పోలింగ్ స్టేషన్‌కు వెళ్లలేదట. "ప్రభుత్వం వద్దనుంచి ఉత్తర్వు, వచ్చింది కాబట్టి తాము వోటు చేస్తున్నట్లు గ్రామ పెద్ద ఒకరు చెప్పారు.

గతంలో సభలో వారు ఈ మారు కూడా రాబా— సర్పంచు ప్రమీణపంత్ ప్రభలజబేర్— అభ్యర్థికే వారు వోటు చేశారు. అయితే తొమ్మిది మంది ఇండిపెండెంట్ అభ్యర్థులు జగదంపం అభ్యర్థి పోటీ చేస్తున్న ఈ నియోజక వర్గం ఎవరు రాజాగారి అభ్యర్థో వారు వెల్లడించలేదు.

పోలింగు అధికారి మృతి

భువనేశ్వర్, మార్చి 7. ఒరిస్సాలోని కెంజొహర్ శాసనసభా నియోజకవర్గంలో ఒకపోలింగ్‌అధికారి పోలింగ్‌స్టేషన్ చేరుకున్న అనంతరం ఆకస్మికంగా మరణించినట్లు ఇక్కడకు అధికార రీత్యా అందిన సమాచారం తెల్పుతోంది.

ఎన్నికలు నిర్వహించడానికి ఆ పోలింగ్ కేంద్రానికి హుటాహుటిన మరొక పోలింగ్ అధికారిని పంపారు.

న్యూఢిల్లీ, మార్చి 7 : విన్న రాజధానిలో పౌరులు పోలింగ్ పట్ల మాపిన ఉత్సాహం కారణంగా సినిమాహాళ్లు వసూళ్లు తగ్గాయి. కొత్త సినిమాలు నగరంలో ఉన్నా సినిమా హాల్సులో నగానికి మించి ప్రేక్షకులు లేరు.

వోటు వేయడంలో స్త్రీల శ్రద్ధా భక్తులు.

జైపూర్, మార్చి 7 : దేశ నియోజక వర్గంలోని అకోల్ వద్ద కొందరు స్త్రీలు వోట్లు వేయడానికి బ్యాలెట్ పెట్టె దగ్గరకు వెళ్లే ముందు పాదరక్షలు వదలి బ్యాలెట్ పెట్టెకు తలవంచి నమస్కరించారు.

కొందరు స్త్రీలు తమ చేతులమీద, తొడుగుల్లమీద ముద్రలు వేశారు.

మహోహరపూర్‌లో బ్యాలెట్ పత్రాలను బ్యాలెట్ పెట్టెలో వేయాలని, ఇంటికి తినుకువెళ్లరాదని చెప్పడానికి పోలింగ్ అధికారులు శ్రమపడవలసి వచ్చింది.

సిరోహీలో ఒకరు వోటు వేయడానికి వెంటిలేటరుకు ఎగబాకారు. బ్యాలెట్ పెట్టెలో వోటు వేయవలసినదిగా అధికారి చెప్పారు.

కుశల్‌ఘర్‌పటల్‌కుంటి, ఆదివాస స్త్రీలు ఉత్సవాలకు హాజరయినట్లు అధికసంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు హాజరయ్యారు.

వారు చక్కగా అలంకరించుకుని ఆభరణాలు ధరించి వచ్చారు. వోట్లు వేసిన తరువాత నృత్యం చేస్తూ పాటలు పాడారు.

పుట్టుమచ్చ ఆధారంగా స్త్రీకి వోటింగ్

చండీఘర్, మార్చి 7: పంజాబ్‌లోని పాటియాలా నియోజకవర్గంలోని ఆజిజ్ పూర్‌లో నిన్న వోటు వేయడానికివెళ్లిన ఒక స్త్రీ పురుషునిగా తన పేరు నమోదు కావడం చూసి ఆశ్చర్యకరితురాలైంది.

ఆమె పేరు గ్యాన్‌కవుర్ కాగా వోటర్ల జాబితాలో గ్యాన్‌చంద్ అని ముద్రించారు. ఆమె చేసుకొన్న విజ్ఞప్తిపై పోలింగ్ ఆఫీసర్ అది వాస్తవమైన పొరపాటుగా నిర్ణయించి ఆమె వోటు చేయడానికి అనుమతించారు.

నిన్న లక్నో పార్లమెంటరీ నియోజకవర్గంలోని లఖీంపూర్ గంజలో ఒక పోలింగ్ బూత్ వద్ద ఇద్దరు కుంటివారైన మహిళలు, ఇద్దరు మూగవారు నిన్న ఓటు చేశారు.

65 సంవత్సరాల వయస్సు కల పక్షవాత రోగిని కారులో వారి కుటుంబ సభ్యులక్నో నియోజక వర్గంలోనిఒక పోలింగ్ స్టేషన్‌కు తీసుకు వచ్చారు. ఆయన నడవలేకపోతుంటే పోలింగ్ సిబ్బంది బ్యాలట్ ముద్రతో ఆయన దగ్గరకు వచ్చి ఓటు వేయించారు.

లక్నో వైద్య కళాశాలలో కంటి వ్యాధికి చికిత్స పొందుతున్న 70 ఏండ్ల వృద్ధుడొకరు ఒక పోలింగ్ కేంద్రంలో ఓటు చేశారు.

అయిదు రోజుల క్రితమే శస్త్రచికిత్స పొందిన శంకర్‌ప్రసాద్ అనే రోగి కూడా ఓటు వేశాడు.

మంజాన్ పూర్‌లో 25 మంది బిచ్చగాండ్రు నిన్న వాహనయోగం ప్రాప్తించింది. వారికి ఒక అభ్యర్థి విజయట్లు కారులోపోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్ళి ఓటు వేయమని ప్రోత్సహించారు.

తమను కారులో ఎక్కించుకొని పోలింగ్ కేంద్రానికితీసుకువచ్చేవరకు వారికిచిన్న పోలింగ్ రోజని కాని, తమకు ఓటు వుందని కాని తెలియదు. కానిపోలింగ్ కేంద్రానికి వచ్చాక వారు రహస్యంగా తమ ఓటు వేశారు. ఎవరికి ఓటు వేసింది చెప్పడానికి నిరాకరించారు.

వృద్ధుల ఉత్సాహం

కేరళలో ముకుందపురంలోని పులలో వికలాంగుడైన ఒక ఓటరు పోలింగ్ కేంద్రంలోకి దేకుకుంటూ వచ్చి తన వోటు వేసి వెళ్లాడు.

అదే నియోజకవర్గంలోని మెతాలా పోలింగ్ కేంద్రంలో ఒక అంధుడు, వికలాంగుడు వచ్చి వోటు వేసి వెళ్లారు.

కొట్టాయం సమీపంలోని ఒకేషాలో 80 ఏండ్ల పైబడ్డ వృద్ధ దంపతులు వచ్చి వోటు వేసి వెళ్లారు.

కొట్టాయంలోని ఒక పోలింగ్ కేంద్రములో వోటు వేసిన 50 ఏండ్ల అంధుడు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంతవరకు తాను వోటు వేయడం మానలేదని చెప్పాడు.

శబరుగు ఉంటున్న శాంతిభవన్ (బీదల ఆశ్రమం) లోని మరి 11 మంది కూడా వోటు వేశారు. ఉమనూర్‌లో వోటు వేసిన వారిలో 90 ఏండ్ల వృద్ధుడు కూడా ఉన్నాడు.

126 ఏండ్ల వృద్ధునిచే వోటింగ్

హజారీబాగ్, మార్చి 6: నిన్న బీహార్‌లోని బర్హరన్ పోలీస్‌స్టేషన్ ప్రాంతంలోని ఒక గ్రామంలో 126 ఏండ్ల వృద్ధుడొకరుఒక పోలింగ్ కేంద్రంలో మొట్టమొదట ఓటు చేశాడు.

ఓటు వేయని ఎన్నికల ప్రధానాధికారి

న్యూఢిల్లీ, మార్చి 7— భారత ఎన్నికల ప్రధానాధికారి శ్రీ ఎస్. పి. సేన్‌వర్మ న్యూఢిల్లీ నియోజకవర్గంలో రేపు వోటు చేయబోవడం లేదు.

ఎన్నికల ప్రధానాధికారి సదనిలో పుట్టంతవరకు తాను వోటు చేయబోమని ఆయన పేర్కొన్నారు. తాను పూర్తిగా తటస్థులుగా ఉండాలని అన్నారు.

ఢిల్లీలో కొత్త కాంగ్రెసుకు టార్చ్ డ్రయినర్ల మద్దతు

ఢిల్లీలో టార్చ్ డ్రయినర్లు కొత్తకాంగ్రెసు పతాకాలను టార్చ్‌లకు కట్టి ఉచితంగా ప్రయాణీకులను తీసుకు వెళ్లారు.

బ్యాంకుల జాతీయకరణ నేపథ్యంలో ప్రయోజనం పొందిన టార్చ్ డ్రయినర్లు ఢిల్లీలో లోక్ సభ ఎన్నికలలో కొత్తకాంగ్రెసుకు గట్టిమద్దతు ఇచ్చారు.



ఉత్తరప్రదేశ్ లో ఒక పోలింగు కేంద్రంలో మహిళల ఉత్సాహం.

పోలింగ్‌రోజు వింతలు - విశేషాలు

శతవృద్ధురాలిచే వోటింగు

పూనా, మార్చి 6: పంజాబ్‌లోని రోహిల్ పార్లమెంటరీ నియోజక వర్గంలో కైరాబాద్ పోలింగ్‌బూత్‌లో 102 సంవత్సరాల వృద్ధురాలు నిన్న వోటు చేసింది. ఆమె నలుగురు కుమారులు ఆమెను పోలింగ్ కేంద్రానికి మోసుకొని తీసుకువచ్చారు.

రాజస్థాన్ అడవులగుండా వెడుతున్న ఒక ఎన్నికల నిర్వహణ బృందానికి నిన్న ఒక పెద్ద పులి ఎదురయింది. బన్‌స్వాడా జిల్లాలోని సీవలకుంట్ అడవులగుండా వీరు వెడతుండగా పులి వీరికి ఎదురయింది.

అదృష్టవశాత్తు ఆ పులి వీరిని చూసి పారిపోయింది. ఈ బృందం గండంగడిచి బయటపడి తమ ప్రయాణం కొనసాగించింది.

ప్రదానం బబ్బువల్ల గాయాలు

తిరువేంద్రం, మార్చి 7 : చిరయింకిల్ నియోజకవర్గంలోని చెంబూరులో యింటిలో నిద్రిస్తున్న కొత్తకాంగ్రెసు కార్యకర్తపై ఎవరో ప్రదానం బబ్బులు విసిరినందున వళ్ళు కారిందని తెలుస్తున్నది. ఆయనను ఆసుపత్రిలో చేర్చారు.

పెజవార్ మఠాధిపతి

మంగుళూరు, మార్చి 7: పెజవార్ మఠాధిపతి శ్రీ విశ్వేశతీర్థ శ్రీ పడంగల్ వేసోటు చేశారు. ఆయన ఉడిపి శ్రీకృష్ణ దేవాలయం అష్టమఠాధిపతులలో ఒకరు. అయితే మిగిలిన నిముగురు వోటు వేయలేదు.

ఓటరు పట్టుదల

రాయపూరు, మార్చి 7. తాను ఎవరికి వోటుచేసేది అనుమానాస్పదంగా ఉండరాదని ఒక వోటరు తాను వోటు వేయదలచుకున్న వ్యక్తి ఎన్నికల చిహ్నాన్ని బాలట్ పత్రంమండి చింపి పెట్టెలో వేయవస్థిద్ధమయినారు. ఎన్నికల నిర్వహణాధికారి వారిమితో వివరించిన తరువాత కొత్త బ్యాలట్ పత్రం యివ్వగా అతడు సరిగా వోటు చేశాడు.

20 మంది అంధుడు చేసిన వోటింగ్

సిమ్లా, మార్చి 7: హంపి, హమీర్ పూర్ నియోజక వర్గాల్లో 20 మంది అంధులు నిన్న తమ వోటు హక్కు వినియోగించుకున్నారు.

వారిలో 13 మంది హమీర్ పూర్ నియోజకవర్గంలోని చిలాస్ పూర్ ప్రాంతంలోను 7 గురు మండి నియోజకవర్గంలోను వోటు చేసినట్లు ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఓటు వేయని గవర్నర్లు

చండీఘర్, మార్చి 7. ప్రస్తుతం జరుగుతున్న లోకసభ ఎన్నికలలో హర్యానా, పంజాబ్ గవర్నర్లు వోటు వేయలేదు. రాష్ట్ర అధినేతలుగా తాము తటస్థులుగా ఉండాలని వారు భావించారు.

హర్యానా గవర్నరు శ్రీ బి. ఎస్. చక్రవర్తి, పంజాబ్ గవర్నరు డాక్టర్ పి. సి. పవాటే చండీఘర్ పార్లమెంటరీ నియోజకవర్గములో వోటర్లు. నేడిక్కడ పోలింగ్ జరిగింది.

మార్క్సిస్టు కార్యకర్తకు కత్తిపోట్లు

కొచ్చిన్, మార్చి 7: పెన్నాటారు వద్ద ఒక పోలింగ్‌బూత్‌ముందు మార్క్సిస్టులకు కొత్తకాంగ్రెసుకు జరిగిన కొట్లాటలో ఒక మార్క్సిస్టు కార్యకర్త కత్తిపోట్లకు తయినాడు. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చారు. పోలీసులు హుటాహుటిని అక్కడకు వెళ్ళారు.

రెండు గ్రామాలలో ఖాళీ పెట్టెలు

మోతిహరి, మార్చి 7. చెంపారన్ నియోజకవర్గంలోని పచరుక, జకిరూ గ్రామాలలో ఎవరూకూడా నేడు వోటు చేయలేదు.

ఎన్నికల బహిష్కరించవలసిందిగా మార్క్సిస్టు కమ్యూనిస్టులు చెప్పినట్లు తెలుస్తున్నది.

"అవుము చూపించండి"

కాన్పూర్, మార్చి 7 : ఒక యాదవ స్త్రీ ఆబు రోడ్డు వద్ద పోలింగ్ కేంద్రానికి వెళ్లి తాను వోటు చేయదలచిన గోవును చూపించవలసిందిగా కోరింది.

బ్యాలెట్ పత్రంపైన మాత్రమే ఆవు ఉన్నట్టు ఆమెకు చెప్పారు. ఆమె నిరుత్సాహం చెందినట్టు గోచరించింది. అయితే బ్యాలెట్ పత్రం తీసుకుని వోటు వేసింది.

కొట్లాటలో 12మందికి గాయాలు

బారెల్లి నియోజకవర్గంలో సంఘటన

బారెల్లి, మార్చి 7: బారెల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో బాల్జాడి పోలింగ్‌కేంద్రం వద్ద ఉభయ పార్టీల మద్దతుదారుల మధ్య జరిగిన కొట్లాటలో 12 మంది గాయపడినారు. వోటరు గుర్తింపు తగాదా యిలా పరిణమించింది. ఈ సందర్భంలో అయిదుగురిని అరెస్టు చేశారు.

కేరళలో సిక్సులైట్ బోనస్సు

అలెప్పీ జిల్లాలోని నవలిపుర పార్లమెంటరీ నియోజక వర్గంలో తిరువళ్ళలోని ఒక పోలింగు బూత్‌కు వంద గజాల లోపులో రాత్రికి రాత్రి అరడజను సిక్సులైట్ పోస్టర్లు వెలిశాయి. తుపాకి ద్వారానే విసర్జం చేస్తుందనీ, అనుమతి లేకుండా ప్రజలు ప్రవేశించవచ్చునని పోస్టర్లు అంటించారు. పోలీసులు వీటిని చింపివేశారు.

ఈ నియోజక వర్గంలో మొదటి రెండు గంటలలోను సుమారు 14 శాతం మంది వోటు వేశారు.

త్రిసేంద్రం నియోజక వర్గంలో మొదటి మూడు గంటలలోను సుమారు ఇరవై శాతం మంది వోటు చేశారు. వీరిలో స్త్రీలు ఎక్కువగానే ఉన్నారు. కొన్ని గ్రామీణ ప్రాంతాలలో పోలింగు మున్మారంగా ఉంది.

అంధుల ఓటింగ్

జైపూర్, మార్చి 7 : గంగాపూర్, సవాయ్ మాధోపూర్ ప్రాంతంలో మార్చి 4 వ జరిగిన లోకసభ ఎన్నికలో 405 మంది అంధులు వోటు చేశారు.

దేసాని నియోజకవర్గంలోని బందరంగర్ పోలింగ్ స్టేషనులో అంధ దంపతులు వోటు చేశారు. అక్కడ మొత్తము అర్గురు అంధులు వోటు వేశారు.

మీసాల సుందరి

డన్‌బాద్, మార్చి 2 : చీరె కట్టుకుని నిండు ముసుగు వేసుకుని వోటు చేయటానికి వచ్చిన ఒక స్త్రీని పోలింగ్ ఆఫీసర్ అవమానించి, ఆమె ముసుగు తీయించాడు. వెంటనే ఆ స్త్రీకి మీసాలు బయటపడ్డాయి. మోసం చేసిన ఈ పురుషుని పోలీసులకు అప్పగించారు.

సంద బ్యాలెట్ పత్రాల గల్లంతు

బెంగుళూరు, మార్చి 7 : మైసూరు రాష్ట్రంలోని కనకపూరా నియోజకవర్గంలోని చెన్నపట్నాలో ఒక పోలింగ్ కేంద్రంలోని 100 బ్యాలెట్ పత్రాలు గల్లంతైనాయి. గత సాయంత్రం తాలూకా ఆఫీసులో లెక్కపెట్టిన మారు పత్రాలు సాయిపట్లు పోలింగు అధికారికి ఏర్పాటు చేయబడ్డది.

ఉడిపి నియోజకవర్గంలో 20 మంది గ్రుడ్డివారు వోటు చేశారు. 95 సంవత్సరాల వృద్ధుడు కూడా ఇక్కడ వోటు చేశాడు.

గోడమీద ముద్ర

బెంగుళూరు, మార్చి 7. అమృతవజ్ఞ డయిన గ్రామీణ ప్రాంతం వోటరు ఒకరు బ్యాలెట్‌పత్రంపై ముద్రవేయడానికిమారుగా గోడపై ముద్రవేశారు.

గత మూడ ఎన్నికలలో వోటు చేశారని ఎలాముద్రవేయవలసింది తనకు తెలుసునని ఆ వోటరు గొప్పలు చెప్పాడట. ఎలాగర్తు పెట్టవలసింది చివరకు పోలింగు అధికారి చెప్పవలసి వచ్చింది.

హర్యానాలో పోలింగ్ కేంద్రంపై దాడి

బ్యాలెట్ పెట్టె అపహరణ

న్యూఢిల్లీ, మార్చి 7— హర్యానాలోని హేమంద్రనగర్ నియోజక వర్గంలో నిన్న ఒక పోలింగ్‌కేంద్రం పై గుంపు దాడి చేసి బ్యాలెట్‌పెట్టెను అపహరించుకుపోయారు.

ఈ సంఘటన దుధ్వా గ్రామంలోని పోలింగ్ కేంద్రంలో జరిగింది. ఈ కేంద్రంపై కొంతమంది వ్యక్తులు దాడి చేసిపోలింగుఅధికారి వద్ద వున్న బ్యాలెట్‌పెట్టెను బలవంతంగా లాగుకుని పారిపోయారని ఇక్కడకు అధికార పూర్వకంగా సమాచారం చేరింది.

ఈ సంఘటన జరిగిన ఏడు గంటల తర్వాత పోలీసులకు వోట్లు లేని భాళీ బ్యాలెట్‌పెట్టెలు పట్టుబడింది.

ఈ పోలింగ్‌కేంద్రంలో మార్చి 9 వతేదీన తిరిగి పోలింగు జరుగుతుందని అధికారులు ప్రకటించారు.

ఈ నియోజక వర్గంలో రావ్‌బీరేంద్ర సింగ్, రావ్‌నిహాల్‌సింగ్ (కొత్తకాంగ్రెస్) మరి నలుగురు అభ్యర్థులు పోటీ చేశారు.

బెంగుళూరులో పోలింగ్ బహిష్కరణ

ఓటర్లకు 'కన్నడ స్వాంతంత్ర్య' విజ్ఞప్తి

బెంగుళూరు, మార్చి 4: ఈ నెల 7 వ తేదీన జరిగే పోలింగును బహిష్కరించాలని కన్నడ ప్రేమికుల సైన్యం అనే సంస్థ కన్నడిగులకు నేడొక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

పోలింగు రోజున ఉపవాసం చేసి ఇంటిలో మంచి కదలరాదని ఈ సంస్థ కార్యదర్శి శ్రీ బసవరాజు విజ్ఞప్తి చేశారు.

బెంగుళూరులో కేంద్రమంత్రి శ్రీ హనుమంతయ్య పోటీ చేశారు. ఈయనపై స్వతంత్రపార్టీ ఎక్కువ ప్రంట్ అభ్యర్థి శ్రీ గోపాలకృష్ణఅడిగా మరి 12 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

ఈ అభ్యర్థుల వల్ల కన్నడుల ప్రయోజనాలు కాపాడబడవని శ్రీ బసవరాజు పేర్కొన్నారు

ఫార్వర్డ్ బ్లాక్ కార్యకర్త హత్య

హావురాలోని పంచాల ప్రాంతంలో నేటి ఉదయం ఒక ఫార్వర్డ్‌బ్లాక్ కార్యకర్తను దుండగులు కొందరు కత్తిపోట్లకు గురిచేసి హత్య చేశారు. ఇతని వయస్సు 35 సంవత్సరాలు.

పోలీసు ఉన్నతాధికారులు హత్య జరిగిన ప్రదేశానికి వెళ్ళి దర్యాప్తు జరుపు తున

ప్రధాన మంత్రిచే అధికారదుర్వినియోగం

పార్లమెంటరీ సంఘంచే దర్యాప్తు: జనసంఘం ప్రధాన కార్యదర్శి ప్రకటన

కొచ్చిన్, మార్చి 7: ఈ మధ్యంతర ఎన్నికలలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె పార్టీ అయిన కొత్త కాంగ్రెసు అధికారాన్ని దుర్వినియోగం చేయడంపైనా, విదేశాల డబ్బును వినియోగించడంపైనా దర్యాప్తు జరిపించాలని జనసంఘం కోరుతున్నది.

ఈ దర్యాప్తు జరుపడానికి పార్లమెంటరీ సంఘాన్ని నియమించాలని కొత్త లోక్‌సభ సమావేశం కాగానే తమ పార్టీ కోరుతుందని జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ఎస్ భండారి నేడిక్కడ చెప్పారు.

ఈ దర్యాప్తులో ప్రాథమిక ఆరోపణలు రుజువైతే దానిపై న్యాయవిచారణ జరిపించాలని ఆయన చెప్పారు.

ఈ విషయంలో అన్ని రాష్ట్రాలలో వున్న జనసంఘం శాఖలు పూర్తి వివరాలతో సమాచారం పంపాలని, ఎన్నికల ఫలితాలను సమీక్షించడానికి తమ పార్టీ కేంద్ర కమిటీ ఈ నెల 20, 21 తేదీలలో ఢిల్లీలో సమావేశమైనప్పుడు ఈ సమాచారాన్ని పరిశీలించగలదని శ్రీ భండారి పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యపక్షాల నాయకులు ఈవారంలో ఢిల్లీలో సమావేశమైనప్పుడు ఇందిరాగాంధి అధికార దుర్వినియోగం సమస్య కూడా ప్రస్తావనకు రావచ్చునని, అప్పుడు ఈ విషయమై ఫ్రంట్ తగు నిర్ణయాలకు రావచ్చునని ఆయన తెలిపారు.

గుంటూరు జిల్లాలో వోట్ల లెక్కింపు

కలెక్టర్ వివరణ

గుంటూరు, మార్చి 7: గుంటూరు జిల్లాలో జరిగిన పోలింగుకు సంబంధించి ఆయా నియోజకవర్గాల వోట్లను యీ క్రింది విధంగా లెక్కించనున్నట్లు గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఎం. వెంకటరత్నం తెలిపారు. ఈ వోట్లు లెక్కింపు ఆయాప్రాంతాలలో 10వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభం అవుతుంది.

గుంటూరు పార్లమెంటరీ సీటుకు సంబంధించి గుంటూరు—1, గుంటూరు—2, తాడికొండ, అసెంబ్లీ నియోజకవర్గాల వోట్లు లెక్కింపు గుంటూరులోను, పెదకూరపాడుల వోట్లు పత్తిపల్లిలోను, తెనాలి వోట్లు తెనాలి తాలూకా ఫీసులోను, మంగళగిరి వోట్లు మంగళగిరి తాలూకాఫీసులోను లెక్కిస్తారు,

సరసరావుపేట పార్లమెంటరీ నియోజకవర్గంలో ప్రతిపాడు మినహా మిగతా అన్ని అసెంబ్లీ స్థానాల వోట్లు గుంటూరు కలెక్టర్ కార్యాలయంలో లెక్కిస్తారు.

బందరు పార్లమెంటరీ నియోజకవర్గంలోని చేమూరు, దుగ్గిరాల తేళ్లె, కూచిపూడి అసెంబ్లీ నియోజకవర్గాలలోని వోట్లను తెనాలిలో లెక్కిస్తారు.

ఒంగోలు పార్లమెంటరీ సీటుకు చెందిన పామూరు, బొబ్బిలి అసెంబ్లీ నియోజకవర్గాల వోట్లు యీ రెండు పట్టణాలలోను లెక్కిస్తారు.

బందరు లోక్‌సభ స్థానంలోగల గుంటూరు జిల్లాలోని అసెంబ్లీ నియోజక వర్గాలలో స్త్రీలకన్నా పురుషులే అధికంగా వోటు చేశారు.

బ్యాలెట్ పెట్టెలను సీళ్ళు వేసిన గదులలో వివిధ తాలూకాఫీసులలోను భద్రపరచారని, వీటికి కాపలా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ చెప్పారు.

శివపురం, మంగళగిరి సంఘటనలు మినహా జిల్లాలో ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరుగలేదని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. హనుమంతనాయుడు చెప్పారు.

—:o:—

కొత్త కాంగ్రెస్‌కు విజయావకాశాలు

శ్రీ పర్వతరెడ్డి విశ్వాసం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7: మార్చి 5 న లోక్‌సభకు జరిగిన మధ్యంతర ఎన్నికలలో తమ పార్టీకి మంచి విజయాలు లభించగలవన్న ఆశాభావాన్ని రాష్ట్ర కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. పర్వతరెడ్డి నేడు వ్యక్తం చేశారు.

శ్రీ పర్వతరెడ్డి నే డిక్కడ ఒక ప్రకటన చేస్తూ రాష్ట్ర ప్రజలు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పట్ల, ప్రధాని ఇందిరాగాంధి పట్ల తమ విశ్వాసాన్ని వ్యక్తం చేశారన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లోని వోటర్లను ఆయన అభినందించారు. స్వప్రయోజన శక్తులు లేది [illegible] వినియోగించు [illegible] ఆయన ముఖంగా [illegible]

శాసనసభకుండలి ఎన్నికగా శ్రీ . హెచ్. దేవానందరావు

[illegible]

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 7: ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యునిగా శ్రీ పి. హెచ్. దేవానందరావును (పిఠింగ్రాబాద్) కీర్తిశేషులు డాక్టర్ దేశరాజు పద్మనాభ రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నియమించారు.

మరుగుజ్జు ఓటరు

గయ, మార్చి 7: కేవలం రెండున్నర అడుగుల ఎత్తు మాత్రమే వున్న ఒక మరుగుజ్జు నానాడా నియోజకవర్గంలో పద్మ అస్త వర్ణనాతీతం. మొదట బ్యాలట్ పత్రంపై ముద్ర వేయటం కోసరం ఒక స్టూలు వేసుకుని యెక్కాడు. ఇతరుల వవ్వడు లక్ష్యపెట్టకుండా ఆ మరుగుజ్జు మరొక స్టూలు యెక్కి బ్యాలట్ పెట్టెలో వోటు వేశాడు.

విషమ సమస్య

భువనేశ్వర్, మార్చి 7: కెండేపుండి నియోజకవర్గంలో ఒక పోలింగ్ కేంద్రం నాలుగుంపొవుకే మూసివేశారు. నిర్ణీత సమయం కేవలం 4 గంటలే అనుకున్న పోలింగ్ అధికారి పొరపాటువల్ల యిది జరిగింది. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు ఆ అధికారి తెలియజేశాడు. ఏమి చేయాలన్నది ఎన్నికల సంఘంవారు నిర్ణయించాలి. ఈ నియోజక వర్గంలో 1022 మంది వోటరులున్నారు. కాని 271 మంది మాత్రం వోటు చేశారు.

కంచే చేను మేస్తే...

ముకుందపురం లోక్‌సభా నియోజకవర్గంలో ఇరికబాలకూడాలోని ఒక పోలింగ్ కేంద్రంలో బ్యాలట్ పత్రాలు యిచ్చే అధికారి ఒక అభ్యర్థికి ప్రచారం చేస్తున్నాడట. పోలింగ్ ఏజంటు ఈ ఆరోపణ చేయగానే అధికారులు అతనిని మార్చి వేరొకరిని నియమించారు.

వోటు వేయని అభ్యర్థి కరియప్ప

మాజీ సైన్యాధిపతి జనరల్ కరియప్ప బొంబాయి ఈశాన్య నియోజకవర్గం నుంచి యిండిపెండెంటుగా శివసేన మద్దతుతో పోటీ చేస్తున్నారు. ఆయన తన వోటు వేయలేదు. బొంబాయి నియోజకవర్గంలో తిరుగుతూ వున్న ఆయన వోటు కూర్చులో మెర్కారావద్ద వున్నది.

214 పరుగులకు వెస్ట్ ఇండీస్ ఆలౌట్

భారత్‌కు వికెట్ నష్టం లేకుండా 22 పరుగులు

పోర్ట్ ఆఫ్ స్పెయిన్, మార్చి 7: ఇక్కడ భారత్—వెస్ట్ ఇండీస్ జట్ల మధ్య నిన్న ప్రారంభమైన రెండవ క్రికెట్ పోటీలో నిన్న మొదటి రోజు ఆట ముగిసే వేళకు భారత జట్టు ఒక వికెట్ కూడా నష్టపోకుండా 22 పరుగులు చేసింది. అంతకుముందు వెస్టిండీస్ జట్టు తన మొదటి ఇన్నింగ్స్‌లో 214 పరుగులకు ఆలవుట్ అయింది. వెస్ట్ ఇండీస్ జట్టులోని డేవిస్ 71 పరుగులు (నాటవుట్) చేశాడు. వెస్ట్ ఇండీస్ స్కోరు వివరాలు:

ఆర్. ఫెడిక్స్ 0, ఎస్. కామాచో 18, ఆర్. కన్హాయ్ 37, పి. లాయిడ్ 7, పి. డేవిస్(నాటవుట్) 71, జి. సోబర్స్ 29, ఎ. బారెట్ 8, ఎం. ఫిండ్లె 1, వి. హెల్డర్ 14, జి. షిల్లింగ్‌ఫర్డ్ 25, జె. మోరిగ్ 0, అదనపు పరుగులు 4, మొత్తం 214.

వికెట్ల పతనం: 1—0, 2—42, 3—62, 4—62, 5—108, 6—132, 7—133, 8—161, 9—214.

బౌలింగ్ వివరాలు:—

అబిద్‌ఆలి:	20—4—54—2.
సోల్కార్:	3—0—12—0.
గవాస్కర్:	1—0—9—0.
బేడి:	16—5—46—3.
ప్రసన్న:	19.5—3—54—4.
వెంకటరాఘవన్:	13—0—35—1.

భారత్ మొదటి ఇన్నింగ్స్: మంకడ్ బ్యాటింగ్ 14, గవాస్కర్ బ్యాటింగ్ 8. మొత్తం 22.

ఎన్నికల పట్ల కోటియా గ్రామాల ప్రజల నిర్లిప్త వైఖరి

భువనేశ్వర్, మార్చి 7: ఒరిస్సా— ఆంధ్రప్రదేశ్ సరిహద్దులో వివాదగ్రస్థమై ఉన్న 19 కోటియా గ్రామాలలో, తొమ్మిది గ్రామాల వోటర్లు ఇటు ఒరిస్సాలో గాని, అటు ఆంధ్రప్రదేశ్‌లో గాని తమ వోటుహక్కు వినియోగించుకోలేదని నిన్న ఇక్కడ అధికారిత్యా అందిన సమాచారం తెల్పుతోంది.

కోటియా వద్ద, రాణాసింగ్‌పద్ద ఒరిస్సా ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెండు బూత్‌లలో నాలుగు గిరిజన గ్రామాలకు చెందిన 1180 వోటర్లు వోట్లు వేయవలసి ఉండగా 196 మంది మాత్రమే వోటుచేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కోటియావద్ద గజెపడర్ వద్ద ఏర్పాటు చేసిన రెండు బూత్‌లలో జనాభా బహు తక్కువగా ఉన్న ఆరు గ్రామాలకు చెందిన వోటర్లలో చాలా తక్కువ మంది మాత్రమే వోటు చేశారు.

రాజధానిలో లంబాసిడర్ కారు దొంగతనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 7: ఎ. డి. ఎస్ 692 నెంబరు గల హిందూస్థాన్ అంబాసిడర్ కారు, ఉస్మానియా పాలిటెక్నిక్ ముందు నిల్చి ఉంచబడినదాన్ని మొన్నరాత్రి ఎవరో దొంగిలించుకొని పోయారని, కారు యజమాని శ్రీ మహమ్మద్ మొయినుద్దీన్, అప్‌జల్‌గంజ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కారును ఇనుగూని నేరస్థులను అరెస్టు చేయుటకు పోలీసులు దర్యాప్తు చేయటం ప్రారంభించారు.

కేరళలో 9 న పోలింగు జరిగే ప్రాంతాల్లో ప్రచారం సమాప్తం

రెండవదశ పోలింగ్‌కు రంగం సిద్ధం

తిరువనంతరం, మార్చి 7: కేరళలో ఇక మిగిలిన 9 లోక్‌సభ నియోజక వర్గాలలోను ఎల్లుండి మంగళవారం ఎన్నికలు జరుగనున్నవి దృష్ట్యా ఈ సాయంకాలం ఆ నియోజక వర్గాలలో ఎన్నికల ప్రచార కోలాహలం విర్రవీగింది. 10 నియోజక వర్గాలలో, నిన్న పోలింగు జరిగింది

9 వ తేదీన పోలింగు జరుగనున్న 9 స్థానాలకు 34 మంది పోటీలో వున్నారు. వీరిలో అయిదుగురు రద్దయిన లోక్‌సభల సభ్యులు వీరంతా తమ పాత నియోజకవర్గాల నుంచే పోటీ చేస్తున్నారు అధికార పక్ష ప్రంటు కొత్త కాంగ్రెసు, కేరళ కాంగ్రెసు కూటమి మొత్తం 9 స్థానాలకు పోటీ చేస్తున్నది

శ్రీ ఎ. కె. గోపాలన్ భార్య శ్రీమతి మణిలా గోపాలన్ (సి పి ఎమ్ తో సహా), ముగ్గురు మహిళలు మంగళవారం పోటీకి నిలబడుతున్న అభ్యర్థులలో వున్నారు

ఇంతవరకు ప్రాతినిధ్యం వహించి అంబళపూళా స్థానంనుంచి తిరిగి పోటీ చేస్తున్న శ్రీమతి గోపాలన్‌తో శ్రీ కె. బాలకృష్ణన్ (ఆర్ ఎస్ పి) శ్రీ కె ఐ వోమన పిళ్లై (ఇండిపెండెంటు)లు పోటీ పడుతున్నారు

భారత ముస్లిం లీగు ప్రధాన కార్యదర్శి శ్రీ ఇబ్రహీం సులేమాన్ సయిత్ శ్రీ కె కున్హాదయ (కొత్త కాంగ్రెసు), శ్రీ కె. కృష్ణన్ (సి. పి. ఎమ్.) డాక్టరు హెచ్రిఆస్టిన్ ప్రభృతులు మగళవారం పోటీలో అభ్యర్థులలో కొందరు తిరువనంతపురం జిల్లాలోని చిరఇంకిర్ నియోజకవర్గంలో, అనేకచోట్ల గత నవంబరులో వగరూర్—కిలిమూర్ ప్రాంతంలో బక్సులే ట్‌లు జరిపిన హత్యలను ఖండిస్తూ పోస్టరులు అతికించబడినవి. మార్క్సిస్టులే బాధ్యులని ఇతర పార్టీలు విమర్శించినవి. అయితే ఆ హత్యలకు సంబంధించి అరెస్టయిన వారిలో యువజన కాంగ్రెసువారు, సి. పి. ఐ. సభ్యులూ వున్నారని మార్క్సిస్టులు ప్రతిగా ప్రచారం సాగిస్తున్నారు.

ఉత్తర ధార్వార్‌లో చురుకుగా పోలింగ్

ఉత్తర ధార్వార్ పార్లమెంటరీ నియోజక వర్గంలో నేడు మధ్యాహ్నం 12 గంటల కల్లా సుమారు 50 శాతం వోటర్లు వోటు చేసినట్లు అంచనా వేయబడింది.

ఈ నియోజకవర్గంనుంచి, కేంద్ర ఉపమంత్రి డాక్టర్ సరోజినీ మహిషి, శ్రీ ఆర్. జి. వరి (సంస్థా కాంగ్రెసు) శ్రీ ఎస్. పి. సిరూరకు (సి. ఎస్. పి.) పోటీ చేస్తున్నారు. వోటర్లు మొత్తం, 4.6 లక్షలకుపైగా వుంటారు.

గ్రామీణ ప్రాంతాలలో పోలింగు మందకొడిగా జరిగింది. పట్టణ ప్రాంతాల్లో ముఖ్యంగా, గదగ్‌లో మధ్యాహ్నం, 12 గంటల కల్లా సుమారు 65 శాతం వోట్లు పోలయినవి.

ఢిల్లీ నుంచి 4 లోక్‌సభ స్థానాల ఫలితాలు బుధవారం ప్రకటన

ఢిల్లీకి సంబంధించిన 7—స్థానాలలోను నాల్గు లోక్ సభ స్థానాల ఫలితాలను బుధవారం సాయంకాలానికి ప్రకటిస్తారు.

మిగిలిన నియోజకవర్గాలు మూడింటి ఫలితాలు ఆ మరుసటిరోజు— గురువారం తెలుస్తాయి.

1967 ఎన్నికలలో 69.78 శాతం పోలింగు జరగ్గా, గత శుక్రవారంనాడు 66 శాతం వోట్లు పోలయినై. 20,16000 మంది వోటరులలోను, 13,45,000 మంది వోటు చేశారు.

రద్దు అయిన లోక్‌సభలో ఈ కేంద్ర పాలిత ప్రాంతంలో 6 స్థానాలు జనసంఘానికు, ఒక్క స్థానంనాటికు అనితక్త కాంగ్రెసుకు చెందినవి.

ఎన్నికల కోలాహలం సరిహద్దుల కావలమంచి పాకిస్థానీల సందర్శన

ఇక్కడకు 27 కిలోమీటర్ల దూరంలోని మ్యాఢిల్, మార్చి 7 పరీక్షల నిర్వహణకు పరీక్ష పేపర్లు దిద్దడానికి ఉపాధ్యాయులకు చెల్లించే రుసుములు పెంచాలని కేంద్ర సెకండరీ విద్యామండలికి చెరదిన అర్థిక ఉప సంఘం సిఫారసు చేసింది.

ఈ ఉపసంఘం సిఫారసులను విద్యామండలి వచ్చే సమావేశంలో పరిశీలించగలదని అధికార వర్గాలవారు నిన్న ఇక్కడ తెలియజేశారు.

బెంగుళూరులో ఎన్నికల పందాలు

బెంగుళూరు, మార్చి 7: నగరంలో నేడు జరుగుతున్న పోలింగ్‌లో ఏ అభ్యర్థి గెలుస్తాడన్న విషయం పై నగరంలోని రెండు యువజన సంస్థలు గట్టిగా పందెం వేసుకున్నాయి. వీరిలో ఒక యువకుడు ప్రధాని ఇందిరాగాంధి అంటే అమితమైన భక్తి విశ్వాసాలు గలవాడు. కొత్త కాంగ్రెసు అభ్యర్థి కరుక యీ నియోజక వర్గంలో వోడిపోతే తాను రెండు తులాల బంగారం యివ్వటమేకాక, మున్నగా గుండు కూడా చేయించుకుంటానని పందెం కాశాడు.

కొత్త కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. బి. పాటిల్ యిక్కడ సంస్థా కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. ఎస్. మెల్లిజేరితో ముఖాముఖి పోటీ చేస్తున్నారు.

వీరి గురించి సంస్థా కాంగ్రెసు, కొత్త కాంగ్రెసుల మధ్య పందాలు అధికంగా వున్నాయి.

—:o:—

వ్యవసాయం, పశు వైద్యంలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులు

తిరుపతిలో ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 7 తిరుపతిలోని వ్యవసాయ విశ్వ విద్యాలయంక్యాంపస్‌లో గత సోమవారంనాడు, వ్యవసాయం, పశు వైద్య శాస్త్రాలలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులకు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపాధ్యక్షులు శ్రీ ఒ. పుల్లారెడ్డి ప్రారంభోత్సవం చేశారు

శ్రీ పుల్లారెడ్డి ప్రారంభోపన్యాసంయిస్తూ రాయలసీమ ప్రాంతపు ప్రత్యేకస్థితిగతులు దృష్ట్యా, మెట్టసాగు గురించి ప్రస్తుత కాలాల సహకారంతో అనంతపురంలో పెద్ద ఎత్తున పరిశోధన చేపట్టబడిందని చెప్పారు

హైదరాబాద్‌పద్ద రాజేంద్రనగర్‌లోను విశాఖజిల్లాలోని అనకాపల్లిలోను, కడపజిల్లాలోని అనంతరాజుపేటలోను, క్షేత్రపరిశోధన కేంద్రాలలో, (ఫారమ్ రిసర్చి సెంటర్స్) ఆధునిక యంత్రసామగ్రిని ఉపయోగించి చేసే వ్యవసాయం ప్రారంభించబడగలదని తెలియచేశారు. వర్షపాతం తక్కువగా వుండే రాయలసీమప్రాంతం మెట్టసాగుపైనే ఆధారపడి వుంటుందనీ, వీటిని సేద్యపు అవసరాలకు సక్రమంగా ఉపయోగించే విషయమై తిరుపతిలో పరిశోధన జరుగుతున్నదనీ శ్రీ పుల్లారెడ్డి తెలియచేశారు. కోయంబత్తూరులో, వ్యవసాయ విశ్వ విద్యాలయంఏర్పాటు చేసేందుకు తమిళనాడు ప్రభుత్వం చేసిన నిర్ణయానికి ఆయన హర్షం వ్యక్తంచేశారు

అంతకుముందు వెటరినరీ కాలేజీప్రిన్సిపాల్ డాక్టర్ పి ఎస్ రాజులు అతిథులకు స్వాగతం చెప్తూ, దేశంలో ప్రభుత్వ తిరుపతిలో టిస్యూకల్చర్ విభాగం నెలకొల్పబడి వైరస్ రిసర్చి చేపట్టబడుతున్నదని తెలియజేశారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ డి జగన్నాథరెడ్డి అధ్యక్షత వహించారు పరిశోధన జరిపి, పరిశోధన ఫలితాలను, రైతులకు అందజేసేందుకు విద్యార్థులు అధ్యాపకులు గ్రామాలకు తరలాలని శ్రీ జగన్నాథరెడ్డి అన్నారు. సైన్సులు (విజ్ఞాన శాస్త్రం) మేరలేదు కనక, సైన్సు పరిశోధన జరిపే వివిధ పరిశోధకుల మధ్య సమన్వయం ఏర్పడాలని అన్నారు

శ్రీ వెంకటేశ్వర వ్యవసాయం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ జి. హెచ్. తంకరరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఆంధ్రప్రదేశంలో అన్ని షాపులలోను దొరుగుచున్నది
గోపాల్ పళ్ళపొడి
పళ్ళకు లేలుపును, బలమునూనగి మధురమైన పరిమళమును శాశ్వతము ఇచ్చుచున్నది.
తయారు చేయువారు:-
ఎస్.పి.ఎస్.జయం & కంపెనీ,
వేల్ కెమిక్కల్ వర్క్స్,
25, కళినాథాళియు వీధి, మధురై-1.
GOPAL TOOTHPOWDER
INDIA
BURMA
CEYLON
MALAYA

కుటుంబము అంతటకు ఫోస్‌ఫోమిన్ వల్ల ఆరోగ్యము కలుగును
ఫోస్‌ఫోమిన్
• శక్తిని పెంపొందించును
• ఆకలిని అధికము చేయును
• నవీన శక్తిని హెచ్చించును
• శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును.
Phosfomin
MULTIPLE HYPOPHOSPHITES & CIPHOLIN
VITAMINS ELIXIR
TT SQUIBB
TT SQUIBB
SARABHAI CHEMICALS
ఫోస్‌ఫోమిన్...
ఆకుపచ్చని పండ్ల రుచిగల
విటమిన్ టానిక్

కనరా బ్రేక్ డ్రమ్ములు
వేగంగా అమ్ముడవుతున్నాయి. ఎందుకంటే—
అవి మేలైనవి, గొప్ప నైపుణ్యంతో చేయబడినవి.
చాలామంది కనరా బ్రేక్ డ్రమ్ములే కావాలని మరీ మరీ అడుగుతున్నారు.
అవి సరిగా బ్రేకులు వేయడానికీ, బ్రేకు లైనింగులు అరిగిపోకుండా వుండడానికీ సహాయపడుతాయి.
కనరా బ్రేక్ డ్రమ్ములు కూడా—ప్రఖ్యాతి కెక్కిన, నమ్మకమైన కనరా స్ప్రింగులు, ఇతర ఆటో విడి భాగాలలాగ విశిష్టమైన లోహంతోనే తయారు చేయబడినవి, కనరా ఆటో భాగాలు జాగ్రత్తగా పరీక్షింపబడిన ముడి సరుకులతో—నియమిత విధానంలో పనిచేసే నవీనమైన లేథ్‌లమీద తయారుచేయబడినందున అవి చాలా ఖచ్చితంగా పనిచేస్తాయి. అవి ఎంత నున్నితంగా వుంటాయంటే—వాటిని అసలు యంత్ర భాగాలతో మార్చివేసినా భేదం తెలియదు.
ఇతర కనరా ఆటో విడిభాగాలు
స్ప్రింగు
గీర్ బాక్స్ డ్రస్ట్ వాషర్స్
మెయిన్ డ్రైవ్ గీర్ రిటైనర్
U బోల్టు
సెంటర్ జాయింట్ హౌసింగ్
ది కనరా వర్క్‌షాప్స్ లిమిటెడ్
కాడియల్ రైల్ మంగళూరు-3.
CW 6071

కేంద్రంలో ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడితే...

ప్రధాన చర్యగా బెంగాల్‌లో దౌర్జన్య శక్తుల అణచివేత: నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7: ఎన్నికల అనంతరం ప్రజాస్వామ్య పక్షాల ఫ్రంట్ ప్రభుత్వం ఏర్పడితే ప్రధాన చర్యగా పశ్చిమ బెంగాల్‌లోని సంఘ వ్యతిరేక శక్తులను పూర్తిగా అణచివేయగలరని సంస్థా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ఈయన నిన్న ఇక్కడ జరిపిన పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ, దేశంలో శాంతి, భద్రతలను పునరుద్ధరించడానికి రవర్ణవ్య చర్యలు జరుపుతున్న ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులను, దారుణంగా అణచివేస్తామని ఇదే తమ ప్రధాన కర్తవ్యమని చెప్పారు.

పోషలిస్టు నినాదాలకు, కమ్యూనిస్టు పద్ధతులకు లోను కాకుండా, ఉత్పత్తులను పెంచే లక్ష్యంతో తమ ఆర్థిక విధానం రూపొందించబడగలదని ఆయన చెప్పారు.

ఎన్నికల ఫలితాలను సమీక్ష చేయడానికి ఈ నెల 13వ తేదీ ఉదయం ఢిల్లీలో తమ పార్టీ కార్యవర్గం సమావేశ మవుతున్నదని తెలిపారు.

భవిష్యత్ కార్యక్రమాన్ని గురించి నిర్ణయాలు తీసుకొనడానికి ఫ్రంట్ పార్టీల నాయకులు 13 సాయంత్రం గాని, 14 ఉదయం గాని ఇక్కడ సమావేశమవుతారని ఆయన చెప్పారు

ప్రధాని ఎవరు ?

ఎవరు ప్రధానమంత్రి కాగలరని ఒక విలేకరి ప్రశ్నించగా ఫ్రంట్ పార్టీల నాయకులు సమావేశమై నాయకుని ఎన్నుకుంటారని శ్రీ నిజలింగప్ప చెప్పారు.

ప్రజాస్వామ్య పక్షాల ప్రభుత్వం ఏర్పడితే భారత్‌లో సుస్థిరత సాధ్యం కాదని అమెరికాలో న్యూయార్క్ టైమ్స్ తదితర పత్రికలు సంపాదకీయాలలో చేసిన వ్యాఖ్యలను గురించి అడుగగా అమెరికన్లు పరిపక్వం చెందినవారు కాదు. రాజకీయాలపై తీర్పు చెప్పడం వారికి చేతకాదు అని నిజలింగప్ప విమర్శించారు.

ఈ పత్రికల వ్యాఖ్యానాలను బట్టి అమెరి[illegible] ప్రభుత్వం, ఇక్కడి శ్రీమతి గాంధి ప్రభు[illegible]గుస్తున్నట్లుగా మనం భావించ[illegible]రించి అమెరికన్లకు అర్థం [illegible] పాటాలు నేర్చుకోడానికి [illegible]కు వెళ్ళడం లేదని [illegible] శ్రీ జగజ్జీవన [illegible] లలో [illegible] తున్న [illegible] రు [illegible] ఉద్యోగాల బ్రహ్మ [illegible]

సి. పి. ఐ. పట్ల జగ్‌జీవన్‌రాం వైఖరి

చరణ్‌సింగ్ హర్షం

లక్నో, మార్చి 7: మితవాద కమ్యూనిస్టు పార్టీతో కొత్త కాంగ్రెసు సంబంధాలపై శ్రీ జగ్‌జీవన్‌రామ్ చేసిన ప్రకటనపట్ల భారతీయక్రాంతిదల్ అధ్యక్షుడు శ్రీ చరణ్ సింగ్ నిన్న ఇక్కడ ఒక ప్రకటనలో హర్షం తెలిపారు.

శ్రీ జగ్‌జీవన్‌రామ్ ఈ ప్రకటన ఆలస్యంగా చేసినప్పటికీ ఈ ప్రకటనలో వెలిబుచ్చిన అభిప్రాయాలకే ఆయన కట్టుబడివుండగలరని తాను ఆశిస్తున్నానని చరణ్‌సింగ్ పేర్కొన్నారు.

మతతత్వవాదులతోను, కమ్యూనిస్టులతోను ఎన్నిక ఒప్పందాలు కుదుర్చుకుంటే రాగల ఫలితాలను జాతీయ వాదులైన జగ్‌జీవన్‌రామ్ వంటి కాంగ్రెసు వాదులు గుర్తించగలరని ఆయన అన్నారు.

జగ్‌జీవన్‌రామ్ మొన్న ఒక పత్రికాగోష్ఠిలో చేసిన ప్రకటన క్రింది విధంగా వున్నది:

కొత్తకాంగ్రెసులో కుదుర్చుకున్న ఎన్నికల ఒప్పందాలు మితవాద కమ్యూనిస్టులు బీహారులో భగ్నం చేశారు. ప్రధానమంత్రి కొంతమందితో సంభాషించడంద్వారా ఈ ఒప్పందాలు కుదుర్చుకోబడినవి. సి. పి. ఐ. మద్దతు గల ఇండిపెండెంట్ అభ్యర్థికి న్యూఢిల్లీ లోక్‌సభస్థానాన్ని ఇవ్వడానికి కొత్త కాంగ్రెసు మీకు తెలియకుండానేఅంగీకరించినదాలని విలేకరులు ప్రశ్నించగా లేదనిజగ్‌జీవన్‌రామ్‌చెప్పారు.

బెంగాల్, బీహార్‌లలో అల్లర్లు చోరీలవల్లనే వాగన్ల కొరత

రైల్వేబోర్డు అధ్యక్షుడు గంగూలీ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 7: బెంగాల్, బీహార్ రాష్ట్రాలలోని బొగ్గు గనుల మంచి బొగ్గు రవాణా చేయడంలో రైల్వేలు ఈ నాడు ఎదుర్కొంటున్న సమస్య వాగన్ల కొరత కాదనీ, శాంతిభద్రతల సమస్య మూలంగాను, ఆ ప్రాంతంలో రైలు మార్గానికి సంబంధించి ఉన్న విద్యుత్‌శక్తి తీగెలు భారీఎత్తున అపహరించబడటం మూలంగాను తాత్కాలికంగా వాగన్ల కొరత ఏర్పడిందనీ రైల్వే బోర్డు అధ్యక్షుడు శ్రీ బి. సి. గంగూలీ నిన్న ఇక్కడ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

శాంతిభద్రతలు దెబ్బతినడంవల్లను, విద్యుచ్ఛక్తి టెలికమ్యూనికేషన్ తీగెలు భారీ ఎత్తున అపహరించబడటంవల్లను తూర్పు, ఆగ్నేయ రైల్వేలలో ఈ సంవత్సరారంభం నుంచి పనులు పూర్తిగా దెబ్బతిని పోయాయని ఆయన వివరించారు.

1965—66 సంవత్సరంలో రైల్వేలు 3,75,000 వాగన్లతో 20.30 కోట్ల టన్నుల సరుకుల రవాణా చేశాయనీ, ఇప్పుడు 4,05,000వ్యాగన్లతో2కోట్లటన్నుల సరుకు మాత్రమే రవాణా చేయగలుగుతున్నాయనీ కూడా ఆయన తెల్పారు.

దేశం ఎదుర్కొంటున్న అన్ని అవస్థలకు ప్రైవేట్ పారిశ్రామికవేత్తలు రైల్వేలను నిందిస్తున్నందుకు తాము విచారిస్తున్నామని శ్రీ గంగూలీ అన్నారు. పరిశ్రమల ఉత్పత్తి ఆరు శాతం వృద్ధి చెందిందన్న వాదం కేవలం అంకెలగారడీ మాత్రమే నని, కలకత్తాలో గత ఒకటి రెండు సంవత్సరాలలో సుమారు 200 పరిశ్రమలు మూత బడినట్లు రైల్వేల అంచనాలు తెల్పుతున్నాయనీ ఆయన అన్నారు.

కలకత్తాలో ఎలెక్ట్రికల్, ఇంజనీరింగ్ పరిశ్రమలు వృద్ధి చెందలేదు సరికదా,

(మిగతా 5వ కాలంలో)

రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి పచ్మారిలో సైనిక విజ్ఞాన దళానికి నూతనపతాకాన్ని బహూకరిస్తున్న దృశ్యం

బొంబాయి నగరంలో 50 శాతం ఓట్లు పోలు

కేరళలో కొద్ది స్వల్ప సంఘటనలు మినహా శనివారం నాడు పోలింగు ప్రశాంతంగా పూర్తి

బొంబాయి, మార్చి 7: బొంబాయి నగరంలో నిన్న జరిగిన పోలింగులో మొత్తం మీద ఏభై శాతంవోట్లువడ్డాయి. 1967లో యీ నగరంలో 65 నుంచి 70 శాతం వోట్లు పోలయ్యాయి.

మధ్య బొంబాయి నియోజకవర్గంలో వాడలాలో రాళ్లు రువ్విన ఒకస్వల్ప సంఘటన మినహా 3179పోలింగ్ బూతులలోను పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. ఏ ప్రాంతంలోను ఎలాంటి ఉద్రేకాలు లేవు.

దొంగవోట్లు వేయడానికి 21 మంది ప్రయత్నించినట్లు పోలీసులు చెప్పారు.

దక్షిణ బొంబాయి నియోజకవర్గంలోని చందన్‌వాడి ప్రాంతంలో నగరంలో అత్యధిక వోట్లు —90 శాతానికి పైగా పడ్డాయి. ఈ ప్రాంతంలోని 10295 మంది వోటర్లలోను 9685 మంది వోటు చేశారు.

ఇదే నియోజకవర్గంలో మధ్యతరగతి వారుండే గిర్‌గామ్ ప్రాంతంలో 70 శాతం వోట్లు పోలయ్యాయి.

మహారాష్ట్ర లోని ఇతర జిల్లాలలో 11 స్థానాలకు జరిగిన పోలింగులో 55 నుంచి 60 శాతం వరకు వోట్లు పోలయ్యాయి. ఈ ప్రాంతాలలో మొత్తం వోటర్లు 59 లక్షల మంది. కేంద్ర సహాయమంత్రి శ్రీ డి. ఆర్. చవాన్, సంస్థా కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ డి. పి. యాదవ్ పోటీ చేస్తున్న కరాడ నియోజకవర్గంలో 65 శాతం వోట్లు పడ్డాయి.

నాగపూర్‌లో కూడా నిన్న వోటింగు జరగవలసి వుంది. కాని పోటీచేస్తున్న ఒక అభ్యర్థి మరణించడం వల్ల యీ ఎన్నికను నాయిదా వేశారు.

కేరళ కత్తిపోటు సంఘటన

కేరళలో నిన్న తొలిదశలో పది పార్లమెంటరీ నియోజకవర్గాలలో పోలింగు జరిగింది. రాష్ట్రం మొత్తం మీద అరడజను సంఘటనలు, ఒక కత్తిపోటు సంఘటన జరిగాయి. కాని ప్రశాంతంగా పోలింగు జరగడానికి యిది అవరోధం కాలేదు.

రాష్ట్రంలో మామూలుగా జరిగేటంత పోలింగు జరుగలేదు. మొత్తం 59.8 లక్షల మంది వోటర్లలోను సుమారు60శాతం వోటు చేసినట్లు రాష్ట్ర ఎన్నికల కార్యాలయానికి సమాచారం అందింది.

1967 లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలో 75.64 శాతం మంది వోటు చేశారు.

తిరువయూపుజా నియోజకవర్గంలో పెరుంబవూరులోని వెట్టూన్‌లో ఒక పోలింగ్ బూత్‌వద్ద కొత్తకాంగ్రెస్, మార్క్సిస్టు కార్యకర్తల మధ్య జరిగిన ఒక కొట్లాటలో ఒక మార్క్సిస్టు కార్యకర్తకు కత్తిపోట్లు తగిలాయి. ఈతనిని ఆసుపత్రిలో చేర్చారు.

రాజస్థాన్‌లో 55 శాతం పోలింగ్

రాజస్థాన్‌లో నిన్నటితో మొత్తం 23 మంది ప్రతినిధుల ఎన్నిక పూర్తి అయింది. నిన్నరాష్ట్రంలోలోక్‌సభస్థానాలకు జరిగిన ఎన్నికలో55శాతంవోటర్లుపాల్గొన్నారు.1967లో 58 శాతానికి కొంత తక్కువగా వోటర్లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికలు లేకపోయినప్పటికీ, పోలింగ్ బూత్‌లు దూరంగా ఉన్నా నిన్న ఇంతమంది వోటర్లు పోలు చేయటం విశేషం.

రాజస్థాన్‌లో వోట్ల లెక్కింపు 10వ తేదీ రాత్రి 8 గంటలకు పూర్తి అయి, ఫలితాలు ప్రకటించబడతాయి.

కొత్త కాంగ్రెసు 23 స్థానాలకు, జనసంఘం ఏడు, స్వతంత్ర ఎనిమిది,ఎస్. ఎస్. పి. రెండు, సంస్థా కాంగ్రెసు నాలుగు, బి. కె. డి. ఒకటి, మార్క్సిస్టులు మూడు స్థానాలకు పోటీ చేశారు. నాలుగు పార్టీల ఫ్రంట్ మొత్తంమీద 19 స్థానాలకు పోటీ చేసింది.

ఈ రాష్ట్రం నుంచి పోటీ చేసిన ప్రముఖులలో జైపూర్, జోద్‌పూర్ రాజమాతలు, బికనీర్ మహారాజా, సేవాలో మాజీ రాయబారి శ్రీ రాజబహదూర్, ప్రదేశ్ కొత్త కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నాథురామ్‌జోషి ప్రభృతులు ఉన్నారు.

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సమాచారాన్ని బట్టి 40 నుంచి 66 శాతం వరకు వోట్లు పడినట్లు తెలుస్తోంది.

శ్రీనగర్‌లో కొత్త కాంగ్రెసు అనుకూలత : బక్షీ ప్రకటన

శ్రీనగర్ లోక్‌సభ స్థానంలో కొత్త కాంగ్రెసుకు విజయం తథ్యమని బక్షీగులాం మహమ్మద్ నిన్న శ్రీనగర్‌లో పత్రికలవారితో మాట్లాడుతూ చెప్పారు.

ఈ ఎన్నికలో కొత్త కాంగ్రెసుకు వ్యతిరేకంగా ప్లెబిసైట్ ఫ్రంట్, జమత్—ఎ—ఇస్లామి, పాకిస్తాన్ అనుకూల రాజకీయ మహాసభ కలిశాయి కాని వీరి ఆట చెలామణి కాలేదనీ, తమ ప్లెబిసైట్ నిర్వహణకు కాశ్మీరును కాకమరో ప్రాంతాన్ని వారు వెతుక్కోవలసి ఉన్నదనీ బక్షీ అన్నారు.

ఓటింగు పూర్తికి 2 గంటల ముందు ఓటింగు బహిష్కరణ

కాశ్మీరులో ఒక మంత్రిపై పోటీ చేస్తున్న జమత్—ఎ—ఇస్లామి అభ్యర్థి పీర్‌గులాం నబిషా నిన్న తమ నియోజకవర్గంలో రెండు గంటలు పోలింగ్ పూర్తి కావడానికి ముందు పోలింగ్‌ను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నియోజకవర్గంలోని ఒక్క అసెంబ్లీ నియోజకవర్గంలో మాత్రం నిన్న ఎన్నికలు జరిగాయి. దీని పేరు అనంతనాగ్. మంత్రి ఈ ఎన్నికలలో వోటర్లను హింసిస్తున్నాడని ఆరోపిస్తూ, అందువల్ల తాము పోలింగ్‌ను బహిష్కరిస్తున్నామన్నారు. శ్రీ షాతో కేంద్ర ఉపమంత్రి శ్రీ మహమ్మద్ షఫీఖురేషి పోటీ చేస్తున్నారు.

నిన్న పోలింగ్ జరిగిన అనంతనాగ్ అసెంబ్లీ నియోజకవర్గంలో తిరిగి పోలింగ్ జరగాలని శ్రీ షా కోరారు.

—:o:—

బొంబాయి, మార్చి 7— మధ్య బొంబాయిలో నేడు శివసేన, కొత్తకాంగ్రెసు కార్యకర్తల మధ్య కొట్లాట జరిగింది.

(3వ కాలం తరువాయి)

నూంద్యాన్ని ఎదుర్కొంటున్నాయి. రైల్వేలకు కావలసిన విద్యుచ్ఛక్తి సంకాల, ఆస్పిల్ల ఉత్పత్తి వడి పోయింది అని కూడా శ్రీ గంగూలీ తెల్పారు.

ఎఫ్. ఇ. సి. ఇ ఫిర్యాదు

బొగ్గు రవాణా చేసే ప్రాంతాలలో అధికారులు వాగన్లు కేటాయించడంలో అక్రమాలకు పాల్పడుతున్నారంటూ వచ్చిన ఆరోపణలను భారత వాణిజ్య సంఘాల సమాఖ్య రైల్వే బోర్డు దృష్టికి తెస్తూ, క్రమబద్ధం కాని రవాణాలను గూర్చి— ప్రత్యేకించి బిహార్ పూర్, నాగపూర్‌లలో— కూలంకషమైన దర్యాప్తు జరపాలన్న సూచనను బలపరిచింది.

యాహ్యాఖాన్ ప్రకటనపై అవామీలీగ్ పరిశీలన

మార్చి 25న జాతీయ శాసనసభ సమావేశానికి హాజరయ్యేందుకు మిగతా పాక్ పక్షాల సమ్మతి

న్యూఢిల్లీ, మార్చి 7: తూర్పు పాకిస్తాన్ ప్రజాభిప్రాయానికి తలవంచి పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ జాతీయ శాసనసభ ప్రారంభ సమావేశం ఈ నెల 25 వ తేదీన జరుగుతుందని చేసిన ప్రకటనకు ప్రత్యుత్తరం తయారు చేసే నిమిత్తం షేక్‌ముజిబుర్ రహ్మాన్ అధ్యక్షతను అవామీ లీగ్ కార్యవర్గం నిన్న రాత్రి డాకాలో అత్యవసర సమావేశం జరిపింది.

మార్చి 3వ తేదీన ప్రారంభం కావలసిన జాతీయ శాసనసభ సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేసిన అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్, అవామీలీగ్ నాయకత్వాన తూర్పు పాకిస్తాన్‌లో భారీ ఎత్తున ఆందోళన కొనసాగుతుండటం దృష్ట్యా నిన్న ఆ ప్రకటన చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో అవామీలీగ్ పాకిస్తాన్ జాతీయ శాసనసభలో నిస్పష్టమైన మెజారిటీ సంపాదించుకున్నది.

నూతన రాజ్యాంగ నిర్మాణం విషయమై అవామీలీగ్ పశ్చిమ పాకిస్తాన్‌లో శ్రీ జుల్. ఎ. భుట్టో నాయకత్వాన ప్రధాన పక్షంగా ఉన్న పీపుల్స్ పార్టీలు ఒక అంగీకారానికి రాలేకపోయినందున జాతీయ శాసనసభ సమావేశాన్ని వాయిదా వేస్తున్నారని అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ సాకు చెప్పారు. ఆ పార్టీల మధ్య అభిప్రాయబేదాలు ఇంకా అలాగే ఉన్నాయి. తూర్పు పాకిస్తాన్‌కు సంపూర్ణ స్వయం నిర్ణయాధికారం కావాలని షేక్ నాయకత్వంలోని అవామీలీగ్ కోరుతున్నది. శ్రీ భుట్టో నాయకత్వంలోని పీపుల్స్‌పార్టీ దానిని వ్యతిరేకిస్తున్నది.

జాతీయ శాసనసభ ప్రారంభ సమావేశానికి అధ్యక్షుడు కొత్త తేదీని నిర్ణయించిన దరిమిలా అవామీలీగ్ కార్యవర్గం అత్యవసర సమావేశం జరిపిందని పాకిస్తాన్ రేడియో ప్రకటించింది. జాతీయ శాసనసభ సమావేశం వాయిదా పడిన మీదట ఆగ్రహావేశభరితులైన తూర్పు పాకిస్తానీలకు భద్రతా దళాల మధ్య భారీ ఎత్తున సంఘర్షణలు చెలరేగి, ఢాకా నగరం రణభూమిగా మారిపోయింది. ఈ సంఘర్షణలలో 300 మంది మరణించారనీ, అనేక వేల మంది గాయపడ్డారనీ అంచనా వేయబడింది.

జాతీయ శాసనసభ ప్రారంభ సమావేశానికి కొత్త తేదీని నిర్ణయిస్తూ అధ్యక్షుడు చేసిన ప్రకటన పట్ల అవామీలీగ్ మినహా ఇతర రాజకీయపక్షాలన్నీ హర్షం వ్యక్తం చేసినట్లు పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్‌తో సహకరించడానికి, చర్చలు జరపడానికి తమ పార్టీ సంసిద్ధంగా ఉన్నదని పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ భుట్టో ప్రకటించారు.

పాకిస్తాన్ ముస్లిలీగ్ (ఖయూమ్ వర్గం) నాయకుడు ఖాన్ అబ్దుల్ ఖయూమ్‌ఖాన్, జమియత్—ఉల్—ఉలేమా—ఎ— పాకిస్తాన్ నాయకుడు మవులానా షా అహమ్మద్‌నూరానీ కూడా జాతీయ శాసనసభ సమావేశానికి హాజరు కావడానికి సంసిద్ధత తెల్పారు.

జమియత్—ఇ—ఇస్లామీ నాయకుడు మవులానా మవూదీ కూడా పార్టీ వ్యక్తం చేస్తూ, సమావేశానికి హాజరయ్యేందుకు తమ పార్టీ సూత్రప్రాయంగా అంగీకరించిందన్నారు.

తూర్పు పాకిస్తాన్ కొత్త గవర్నర్

లెఫ్టినెంట్ జనరల్ టిక్కాఖాన్ తూర్పు పాకిస్తాన్ కొత్త గవర్నర్‌గా నియుక్తులైనట్లు పాకిస్తాన్ రేడియో నిన్న రాత్రి ప్రకటించింది.

తూర్పుపాక్‌లో హత్యాకాండ: బెంగాలీ రచయితల ఖండన

కలకత్తా, మార్చి 7: తూర్పు పాకిస్తాన్‌లో ఇటీవల జరుగుతున్న హత్యా కాండను ఖండిస్తూ పశ్చిమ బెంగాల్‌లోని ప్రముఖ రచయితలు నిన్న ఒక ప్రకటన చేశారు.

తూర్పు పాకిస్తాన్ రాజకీయ భవితవ్యం సమస్య ఆ దేశం అంతరంగిక వ్యవహారం. దానిని గూర్చి మేము చెప్పేది ఏమీ లేదు. అక్కడి ప్రజల తుపాకులు రక్తపుటేరులలో మునిగి పోవని మాత్రమే మేము ఆశిస్తున్నాం. ఇటీవల అక్కడ జరిగిన హత్యా కాండను గర్హించడానికి భాష చాలడం లేదు అని ఆ ప్రకటనలోవారు పేర్కొన్నారు.

ప్రకటన పై సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు తారాశంకర బంద్యోపాధ్యాయ, ఆనందశంకరరే, ప్రేమేంద్రమిత్రా, బిష్ణుడే గోపాల్‌పాల్దర్, దక్షిణారంజన్‌బోస్, సంతోష్ కుమార్‌ఘోష్, ప్రభృతులు వున్నారు.

రెహమాన్ ఖండన

తూర్పు పాకిస్తాన్‌లో "అణిచివేతను అణిచివేయవలసిందని పాకిస్తాన్ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకురావలసిందిగా తాము అమెరికాను గానీ, మరియే యితర దేశానికీగానీ విజ్ఞప్తి చేసి వుండలేదని ఆ విధంగా చేసినట్లు వచ్చిన వార్తలను ఆయన ఖండించారు.

ఆకాశవాణి (ఆలిండియా రేడియో) ప్రసారంచేసిన వార్తలపై వ్యాఖ్యానిస్తూ శ్రీ ముజిబుర్‌రెహమాన్, పీపుల్స్ పార్టీ అధ్యక్షుడు శ్రీ జుల్‌ఫికార్‌అలీభుట్టోతో తాము అధికారం పంచుకోవడానికి యిష్టపడుతున్నట్లు చెప్పినట్లనటం కూడా సరి కాదని ఆయన చెప్పారు.

ఆకాశవాణి ప్రసారంచేసినట్లు చెప్పుతున్న ఆ వార్తలు కొంపెలుగుగా కల్పించినవి లేక ఊహాజనితాలు అని ఆయన అన్నారు.

అగ్రరాజ్యాల సహాయం కోరలేదు: ముజిబర్ ప్రకటన

తూర్పు పాకిస్తాన్‌లో కొనసాగిస్తున్న అణచివేతచర్యలను నిల్పవలసిందిగా పాకిస్తాన్ ప్రభుత్వాన్ని వత్తిడి చేయవలసిందిగా అమెరికాను గాని, మరో అగ్రరాజ్యాన్ని గాని తాము కోరలేదని అవామీలీగ్ నాయకుడు శ్రీ ముజిబుర్‌రహ్మాన్ నేడు స్పష్టం చేశారు. ఈ సందర్భంలో కొన్ని పత్రికలలో పడిన వార్తలను ఆయన ఖండించారు.

పీపుల్స్‌పార్టీ అధ్యక్షుడు శ్రీ జుల్. ఎ. భుట్టోతో కలసి అధికారం పంచుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు వెలువడిన వార్తలను కూడా షేక్‌ముజిబుర్‌రహ్మాన్ ఖండించారని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

దేశ సమైక్యతను కాపాడేందుకు, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించేందుకు అధ్యక్షుడు శ్రీ యాహ్యాఖాన్ ఇప్పుడు ఏమి చర్య తీసుకుంటారా అని యావద్దేశం ఆదుర్దాగా ఎదురు చూస్తున్నదని జమ్మత్—ఇ—ఇస్లామీ నాయకుడు మవులానా మవుదూదీ లాహోర్‌లో అన్నారు.

పాక్ అధ్యక్షుని చర్యలు

నూర్ ఖాన్ సమర్థన

కరాచి, మార్చి 7 పాక్ అధ్యక్షుడు యాహ్యాఖాన్ తీసుకుంటున్న చర్యలు ప్రజలలో విశ్వాసాన్ని కలుగజేయవని ఎయిర్ మార్షల్ నూర్‌ఖాన్ నిన్న ఒక ప్రకటనలో వెలువరించారు.

మార్చి 10 వ తేదీన రాజకీయ పార్టీల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం అవసరమని దీనివల్ల పరిస్థితి మరింత ఉద్రిక్తం కాగలదని ఆయన అన్నారు.

జాతీయ శాసనసభ సమావేశాన్ని ఎప్పుడు ప్రారంభించేది యాహ్యాఖాన్ వెంటనే ప్రకటించాలని ఆయన కోరారు.

—:o:—

మైసూరు శాసనసభ బడ్జెట్ సమావేశాలు

బెంగుళూరు, మార్చి 7: మైసూరు శాసనసభ బడ్జెట్టు సమావేశాలు మార్చి 15 నుంచి ప్రారంభమవుతాయి. ఆరోజునే 1971—72 రాష్ట్ర బడ్జెట్టు ప్రతిపాదన జరుగుతుంది.

బెంగుళూరు, మార్చి 7: మైసూరు ముఖ్యమంత్రి శ్రీ వీరేంద్రపాటిల్ నిన్న సాయంకాలం ఢిల్లీ వెళ్ళవలసింది. కాని ఢిల్లీ విమానం ఇక్కడకు రావడం ప్రయాణం వాయిదా వేసుకున్నారు.

మీ విశ్వసించ తగినది
స్టేన్స్‌టైర్



స్టేన్స్‌టైర్ యావిశ్వసనీయత. మీ రోడ్డుకు మీ భద్రతకు

సూపర్ సర్ఫ్ తో ఒక్కసారి ఉతికితే, ఇంకే ఇతర పౌడరుతో ఉతికిన దాని కన్న ఎక్కువ తెల్లదనం వస్తుంది

సూపర్ సర్ఫ్ తో ఉతికిన బట్టలు, దానికి పోటీగా ఉన్న సాటి ఉత్పత్తులతో ఉతికిన బట్టల కన్న, విశేషంగా ఎక్కువ తెల్లదనం కలిగి ఉంటాయని విస్తారమైన లేబొరేటరీ పరిశోధనలు మళ్ళీ మళ్ళీ నిరూపించాయి. ఇతరులకు తప్పెర కలిగించే తెల్లదనం సూపర్ సర్ఫ్ మీ బట్టలకిస్తుంది. రెండో రకం వాడకండి. ఇతరులతో ప్రయోగ బ్రాండ్ సూపర్ సర్ఫ్ కోసం అడగండి.

ఈ పరీక్ష చేసి చూడండి



సూపర్ సర్ఫ్ అన్నిటి కంటె అమిత తెల్లగా ఉతుకుతుంది

(మరే ఇతర తెలుపుచేసే పౌడరు దీన్ని కక్కలేదు)

లింటాస్-SU. 115-145 TL

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar Vijayawada-3
Editor: S. Sambhu Prasad. Phone: Vijayawada 5667 & 5226